RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన


TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: HYDERABAD | సంపుటి: 10 | సంచిక: 167 | సోమవారం,06, జనవరి, 2025 | ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ | అసోసియేట్ ఎడిటర్: కే రాజేంద్ర ప్రసాద్ | పేజీలు: 08 వెల: 2 రూ/-


## ఐదో వంతు భారతీయులకే

- హెచ్1బీ వీసాలపై అమెరికా ఇమ్మిగ్రేషన్ విభాగం వెల్లడి
- టెక్ సంస్థలు ఇన్ఫోసిస్, టీసీఎస్‌లకే అధిక వీసాలు




న్యూఢిల్లీ: అమెరికా జారీ చేసిన హెచ్1బీ వీసాలలో ఐదో వంతు భారత్‌కు చెందిన టెక్ కంపెనీలు దక్కించుకున్నాయి. అందులో ఇన్ఫోసిస్, టాటా కన్సల్టెన్సీ సర్వీస్ (టీసీఎస్)లకు ఎక్కువ వీసాలు లభించాయని యూఎస్ ఇమ్మిగ్రేషన్ శాఖ ప్రకటించిన వివరాల్లో వెల్లడించింది. 2024 సెప్టెంబర్ నాటికి 1.3 లక్షల హెచ్1బీ వీసాలు జారీ కాగా, అందులో 24,766 భారత్‌కు చెందిన వివిధ కంపెనీలకు లభించాయి.

## నలుగురు మావోయిస్టుల ఎన్‌కౌంటర్

- ఛత్తీస్‌గఢ్‌లోని అబూజ్‌మడ్ అడవుల్లో ఎదురుకాల్పులు
- డీఆర్‌జీ కానిస్టేబుల్ మృతి



ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టుల ఏరివేత కొనసాగుతోంది. బస్తర్ రీజియన్‌లో భద్రతబలగాలతో జరిగిన ఎదురుకాల్పుల్లో నలుగురు నక్సలైట్లు మృతిచెందారు. జిల్లా రిజర్వ్ గార్డు దళానికి చెందిన ఒక హెడ్‌కానిస్టేబుల్ కూడా ఎన్‌కౌంటర్‌లో మరణించినట్లు పోలీసులు తెలిపారు.

## ఏపీ, తెలంగాణ కలిసి

# ప్రపంచంతో పోటీ పడాలి

- సమస్యలుంటే చర్చించుకుని పరిష్కరించుకుందాం
- ఐటీ, ఫార్మాల్లో అత్యున్నత స్థాయిలో తెలుగువారు
- హాలీవుడ్‌తో పోటీ పడుతున్న తెలుగు సినిమా రంగం
- గతంలో జాతీయ రాజకీయాల్లో కీలకంగా తెలుగునేతలు
- ప్రస్తుతం అటువంటి ప్రభావం చూపలేకపోతున్నాం
- సైబరాబాద్‌తో ఐటీని చంద్రబాబు అభివృద్ధి చేస్తే..
- దానిని వైఎసఆర్ మరింత ముందుకు తీసుకెళ్లారు
- ప్రపంచంలోని తెలుగువారు పెట్టుబడులు పెట్టండి
- సింగిల్ విండోలో అనుమతులిస్తాం: సీఎం రేవంత్‌రెడ్డి
- ప్రపంచ తెలుగు సమాఖ్య ముగింపు సభలకు హాజరు



తెలంగాణ రాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌కు పోటీ అని చాలామంది అంటుంటారని, కానీ.. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ కలిసి ప్రపంచ దేశాలతో పోటీపడేలా అభివృద్ధి చెందాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆకాంక్షించారు. ఆ దిశగా ఆలోచనా విధానంలో మార్పు తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. ఏపీ, తెలంగాణ పోటీ పడే కన్నా.. రెండు రాష్ట్రాలు కలిసి అభివృద్ధి పథం వైపు నడిస్తే కచ్చితంగా ప్రపంచంలోనే ఆదర్శవంతమైన రాష్ట్రాలుగా రాణిస్తాయని పేర్కొన్నారు. ఇరు రాష్ట్రాల మధ్య ఏమైనా సమస్యలున్నా.. చర్చించుకుని పరిష్కరించుకుందామని అన్నారు. దేశాల మధ్య యుద్ధాలు తలెత్తినప్పుడు కూడా చర్చల ద్వారా పరిష్కారమైన సందర్భాలున్నాయని, రాష్ట్రాల మధ్య సమస్యలను పరిష్కరించుకోడానికి ఆ విధంగా ఆలోచన చేయలేమా! అని వ్యాఖ్యానించారు. ఆదివారం హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో జరిగిన ప్రపంచ తెలుగు సమాఖ్య మహాసభల ముగింపు ఉత్సవానికి సీఎం రేవంత్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తొలుత నార్నే విజయలక్ష్మి సంపాదకత్వంలో వెలువడిన "తెలుగుదనం- తెలుగు ధనం" పుస్తకాన్ని ఆవిష్కరించారు.

## కేసీఆర్ రైతుబంధువు ..

# రేవంత్ రాబందు : కేటీఆర్

- కాంగ్రెస్ అంటే మోసం, దగా, నయవంచన: కేటీఆర్
- 15వేలు అని చెప్పి 12 వేలే ఇస్తామనడం ధోకా
- స్థానిక ఎన్నికలు గట్టెక్కేందుకే భరోసా ప్రకటన
- సీఎం రేవంత్రెడ్డి మోసాన్ని రైతులు క్షమించరు
- రైతులకు తీరని ద్రోహం చేసినందుకు తెలంగాణ ప్రజాక్షేత్రంలో రేవంత్ ముక్కు నేలకు రాయాలె
- 70 లక్షల మంది రైతుల్ని వంచించినందుకు రాహుల్గాంధీ క్షమాపణ చెప్పాలె: కేటీఆర్
- నేటినుంచి బీఆర్ఎస్ నిరసనలు
- జిల్లా, మండల, నియోజకవర్గ కేంద్రాల్లో ఆందోళనలు
- ఎకరానికి 15 వేల పంట పెట్టుబడి సాయం ఇచ్చేదాక గ్రామాలకు వచ్చే కాంగ్రెస్ నాయకులను అడ్డుకోండి
- రైతులకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు



కాంగ్రెస్ పార్టీ అంటేనే మోసం, దగా, నయవంచన అని మరోసారి రుజువయ్యిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రైతు భరోసా కింద 15 వేలు ఇస్తామని చెప్పి.. ఇప్పుడు 12 వేలకు కుదించడం రైతులను నిలువునా వంచించడమే అని విమర్శించారు. ఈ ద్రోహాన్ని తెలంగాణ రైతాంగం ఎప్పటికీ క్షమించరని పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. నమ్మి ఓటేసిన పాపానికి పచ్చి మోసానికి పాల్పడ్డ ఈ కాంగ్రెస్‌ను రైతన్నలు పాతరేస్తారని అన్నారు. కాంగ్రెస్ చేసిన దానికి మోసం అనే పదం చిన్నదైపోతది. దగా, నయవంచన పదాలు కూడా సరిపోవని విమర్శించారు. కాంగ్రెస్ రైతాంగానికి చేసిన ఈ ద్రోహం.. తెలంగాణ చరిత్రలో చీకటి అధ్యాయంగా మిగిలిపోతుందని వ్యాఖ్యానించారు. కపట నాటకాలకు, నోరు తెరిస్తే అబద్ధాలకు, బూటకపు వాగ్దానాలకు కేరాఫ్ కాంగ్రెస్/ రేవంత్ అని రైతాంగానికి అర్థమైపోయిందని అన్నారు. తెలంగాణ చరిత్రలో రేవంత్ రైతుద్రోహిగా మిగిలిపోతాడని చెప్పారు.

## 8 నుంచి ప్రపంచ తెలుగు మహాసభలు

**-జీజీయూ చాన్స్‌లర్ చైతన్య రాజు**



గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ ప్రాంగణంలో ఈ నెల 8 నుంచి చైతన్య విద్యా సంస్థల ఆధ్వర్యంలో ప్రపంచ తెలుగు మహాసభలు నిర్వహించనున్నట్లు జీజీయూ చాన్స్‌లర్ కేవీవీ సత్యనారాయణరాజు తెలిపారు. ఇందుకు సంబంధించిన పోస్టర్‌ను ఆదివారం ఇక్కడి వర్సిటీలో ఆవిష్కరించారు. తెలుగు భాష ఔన్నత్యాన్ని చాటిచెప్పాలనే సంకల్పంతో రెండు రోజులు సభలు నిర్వహిస్తున్నామన్నారు. ఇందుకోసం వర్సిటీ ప్రాంగణంలో నన్నయ, రాజరాజ నరేంద్ర, వీరేశలింగం పేరిట వేదికలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ మహాసభలకు మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, సుప్రీంకోర్టు మా జీ ప్రధాన న్యాయమూర్తి ఎన్వీ రమణ, తెలుగు రాష్ట్రాలకు చెం దిన గవర్నర్లు, కేంద్ర, రాష్ట్ర మంత్రులు, న్యాయకోవిదులు, భాషా పండితులు, సినీ నటులు, రచయితలు హాజరవుతారని చెప్పారు.

## మేం అధికారంలోకి వస్తే 'దిల్లీ' సంక్షేమ పథకాలు

# ఆగవ్- అవినీతి అంతా ఊడ్చేస్తాం ! : మోదీ

- ఆమ్ ఆద్మీ పార్టీపై విమర్శలు గుప్పించిన ప్రధాని మోదీ
- కేంద్రంతో పోరాటానికే ఆప్ సర్కార్ పదేళ్లు వృథా చేసిందని ఎద్దేవా
- దిల్లీ ఆపదగా ఆప్ సర్కార్ : మోదీ
- 'ఆప్ దృష్టి అంతా శీష్ మహల్ పైనే'
- 'అభివృద్ధి పనులన్నీ మేమే చేస్తున్నాం'
- 'ఎండాకాలం వస్తే తాగునీటికి ఇబ్బందులు'
- 'బీజేపీని ఆశీర్వదించడానికి ప్రజలు రెడీ'
- అభివృద్ధి పనులు ప్రారంభం
- మెట్రోలో మోదీ ప్రయాణం
- 'ప్రధాని ఆ అపోహను తొలగించారు'
- అప్పుడు మాత్రమే కేంద్రంతో సంఘర్షణ : కేజ్రీవాల్
- 'దేశరాజధానిలో శాంతి భద్రతలు విఫలం'



దిల్లీలోని ఆప్ సర్కార్ గత దశాబ్ద కాలంగా కేంద్రంతో పోరాడుతూ సమయం వృథా చేస్తోందని ప్రధాని నరేంద్ర మోదీ ఆరోపించారు. దేశ రాజధానిని భవిష్యత్తు నగరంగా మార్చేందుకు బీజేపీకి ఒకసారి అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరారు. బీజేపీ అధికారంలోకి వస్తే ప్రజా సంక్షేమ పథకాలు నిలిపివేయదని, అవినీతిని అంతం చేస్తుందని పేర్కొన్నారు. ఈ మేరకు రోహిణి ప్రాంతంలో జరిగిన బీజేపీ పరివర్తన్ ర్యాలీలో ప్రధాని వ్యాఖ్యానించారు.

**దిల్లీ ఆపదగా ఆప్ సర్కార్ : మోదీ**

దిల్లీకి ఆప్ సర్కార్ ఆపదగా ఉందని ప్రధాని మోదీ ఆరోపించారు. దిల్లీలో బీజేపీ మార్పునకు నాంది పలుకుతుందని తెలిపారు. దిల్లీలో ఆపద(ఆప్?ను ఉద్దేశించి) ప్రభుత్వం తొలగిపోతే, అభివృద్ధి చేసే డబుల్ ఇంజిన్ సర్కార్ వస్తుందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం దిల్లీలో హైవేల అభివృద్ధి చేస్తోందని, మెట్రో నెట్?వర్క్ విస్తరణ పనులు చేపడుతోందని తెలిపారు. నమో భారత్ ప్రాంతీయ రాపిడ్ ట్రాన్సిట్ సిస్టమ్?ను కూడా ప్రారంభించిందని వెల్లడించారు.

**'ఆప్ దృష్టి అంతా శీష్ మహల్ పైనే'**

"దిల్లీ మెట్రో స్టేషన్ నుంచి బయటకు అడుగు పెట్టగానే గుంతల రోడ్లు, పొంగిపొర్లుతున్న మురుగు కాల్వలు కనిపిస్తాయి. కొన్ని ప్రాంతాల్లో ఆటో, క్యాబ్ డ్రైవర్లు సుదీర్ఘ ట్రాఫిక్ జామ్ కారణంగా ఇబ్బందులు పడుతున్నారు. గత పదేళ్లుగా దిల్లీ ఆపద సర్కార్?ను చూసింది. అందుకే ప్రజలు 'ఆపద సర్కార్?ను ఇక తట్టుకోలేము. మార్పును తీసుకురండి' అని స్లోగన్ ఇస్తున్నారు. కొవిడ్ సమయంలో దిల్లీ ప్రజలు ఆక్సిజన్, మందుల కోసం ఇబ్బందులు పడుతుంటే ఆప్ సర్కార్ దృష్టి మాత్రం శీష్ మహల్ నిర్మాణంపైనే ఉంది. శీష్ మహల్ నిర్మాణం కోసం భారీగా ఖర్చు చేశారు. ఇది నిజం. దిల్లీ ప్రజలను ఆప్ సర్కార్ పట్టించుకోవడం లేదు. "

**- నరేంద్ర మోదీ, భారత ప్రధాని**

**'అభివృద్ధి పనులన్నీ మేమే చేస్తున్నాం'**

దిల్లీలో కమలం పార్టీ అధికారంలోకి వస్తే కేంద్ర ప్రభుత్వం పథకాలను అమలు చేస్తుందని మోదీ తెలిపారు. దిల్లీలోని ఆపద సర్కార్?కు ప్రజల అభివృద్ధిపై దృష్టి లేదని ఆరోపించారు. దిల్లీలో అభివృద్ధి పనులన్నీ కేంద్ర ప్రభుత్వమే చేస్తోందని అన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద పేదలకు ఇళ్లను కేంద్ర ప్రభుత్వమే కట్టిస్తోందని వెల్లడించారు.

## కుప్పకూలిన కోస్ట్‌గార్డ్ హెలికాప్టర్

**- ముగ్గురు సిబ్బంది మృతి**



ఇండియన్ కోస్ట్?గార్డ్?కు-ఐసీజీ చెందిన హెలికాప్టర్ ఒకటి గుజరాత్‌లోని పోర్?బందర్ తీరంలో కుప్పకూలింది. ఈ ప్రమాదంలో ఇద్దరు పైలట్లు సహా ముగ్గురు సిబ్బంది మృతి చెందారు. కోస్ట్‌గార్డ్ గార్డ్ ఎయిర్ ఎన్‌క్లేవ్‌లో ఇది కూలిపోయినట్లు తెలుస్తోంది. ఈ విషయాన్ని ఐసీజీ అధికారులు ప్రకటించారు. ఈ హెలికాప్టర్ ప్రయాణం మొదలుపెట్టాక సాంకేతిక సమస్యలను ఎదుర్కొంది. ఆ తర్వాత కొద్దిసేపటికే అది కూలిపోయింది. దీనిపై కోస్టు గార్డు ఇప్పటికే దర్యాప్తు చేపట్టింది. ఇప్పటికే ఏఎల్‌హెచ్(అడ్వాన్స్‌డ్ లైట్ హెలికాప్టర్) హెలికాప్టర్లలో కీలకమైన రక్షణ చర్యలకు హిందూస్థాన్ ఏరోనాటికల్ సంస్థ ఇప్పటికే చర్యలు చేపట్టింది. గతేడాది కూడా ఈ శ్రేణికి చెందిన హెలికాప్టర్లు ప్రమాదాలకు గురయ్యాయి. డిజైన్ సమస్యలు ఉండటం వల్ల చాలా చోట్ల వీటిని వాడటం లేదు. గతేడాది మార్చి 8న నౌకాదళానికి చెందిన ఏఎల్‌హెచ్ ధ్రువ్ ముంబయి తీరంలో ప్రమాదానికి గురైంది. అందులోని ముగ్గురుని నేవీ పెట్రోలింగ్ ఎయిర్‌క్రాఫ్ట్?తో రక్షించారు. ఈ ఘటన తర్వాత ఏఎల్?హెచ్? హెలికాప్టర్ల వినియోగాన్ని త్రివిధ దళాల్లో నిలిపివేశారు. కొన్నాళ్లకు సైన్యం వీటి సేవలను పునరుద్ధరించింది. అనంతరం కొన్నాళ్లకే మరో హెలికాప్టర్ కూలిపోయింది. అప్పుడు నాడు సాంకేతిక లోపం తలెత్తడం వల్ల జమ్మూకశ్మీర్‌లోని కిశ్త్‌వాడ్ జిల్లా అటవీ ప్రాంతంలో అత్యవసరంగా దించేందుకు ప్రయత్నిస్తుండగా ఈ హెలికాప్టర్ కుప్పకూలింది. ఆ ఘటనలో తెలంగాణకు చెందిన టెక్నికల్ నిపుణుడు పబ్బల్ల అనిల్(29) మృతి చెందారు.

తెలంగాణ సేన

సోమవారం,06, జనవరి, 2025

# మేం అధికారంలోకి వస్తే 'ఢిల్లీ' సంక్షేమ పథకాలు

## ఆగవ్- అవినీతి అంతా ఊడ్చేస్తాం ! : మోదీ

"మనం 2025లో ఉన్నాం. 21వ శతాబ్దంలో 25 ఏళ్లు అయిపోయాయి. అంటే పావు శతాబ్దం అయిపోయింది. రాబోయే 25 ఏళ్లు ఢిల్లీ భవిష్యత్తుకు చాలా కీలకం. గతేడాది కేంద్ర ప్రభుత్వం భద్రత, ఆరోగ్యం, ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు ఢిల్లీకి రూ.75,000 కోట్లు ఇచ్చింది. ఢిల్లీలో పట్టణాభివృద్ధికి నమూనాగా నిలిచే అభివృద్ధి అవసరం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పనిచేసినప్పుడే ఇది సాధ్యమవుతుంది." అని నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు.

**'ఎండాకాలం వస్తే తాగునీటికి ఇబ్బందులు'**

ఢిల్లీ రవాణా వ్యవస్థను ధ్వంసం చేయడంలో ఆపద సర్కార్ ఎలాంటి అవకాశాన్ని వదిలిపెట్టలేదని మోదీ ఆరోపించారు. దేశ రాజధాని వాసులు ఎండాకాలం వస్తే తాగునీటి కోసం ఇబ్బందులు, వర్షం వస్తే నీటి ఎద్దడి, చలికాలం వస్తే ఊపిరి పీల్చుకోవడానికి ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ఢిల్లీవాసుల శక్తి ఏడాదంతా ఆపద సర్కార్?తో పోరాడేందుకే సరిపోతుందని ఎద్దేవా చేశారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకానికి కూడా ఆప్ సర్కార్ అడ్డంకులు సృష్టిస్తోందని ఆరోపించారు.

**'బీజేపీని ఆశీర్వదించడానికి ప్రజలు రెడీ'**

"ఢిల్లీ ప్రజలు లోక్?సభ ఎన్నికలలో బీజేపీని ఆశీర్వదించారు. మళ్లీ ఇప్పుడు అసెంబ్లీ ఎన్నికల్లో కమలం పార్టీని ఆశీర్వదించడానికి సిద్ధంగా ఉన్నారు. ఆపద సర్కార్ నుంచి ఢిల్లీకి విముక్తి కల్పించడానికి ప్రజలకు ఇదే మంచి అవకాశం." అని మోదీ వ్యాఖ్యానించారు.

**అభివృద్ధి పనులు ప్రారంభం**

అంతకుముందు దేశ రాజధాని ఢిల్లీలో ప్రధాని మోదీ పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఢిల్లీ-ఘజియాబాద్-మేరఠ్ నమో భారత్ కారిడార్, ఢిల్లీ మెట్రో ఫేజ్ %×ు%లోని జనక్ పురి వెస్ట్-కృష్ణా పార్క్ మెట్రో విస్తరణ పనులను మోదీ ప్రారంభించారు. అలాగే రిథాలా-నరేలా-కుండ్లీ కారిడార్?కు శంకుస్థాపన చేశారు.

**మెట్రోలో మోదీ ప్రయాణం**

ఉత్తర్?ప్రదేశ్?లోని సాహిబాబాద్, ఢిల్లీలోని న్యూ అశోక్ నగర్ మధ్య నమో భారత్ ఆర్ఆర్ఆర్ టీఎస్ కారిడార్?లో 13 కిలోమీటర్ల అదనపు సెక్షన్ను ప్రారంభించారు. అనంతరం ఆయన విద్యార్థులతో కలిసి సాహిబాబాద్ నుంచి న్యూ అశోక్ నగర్ వరకు ప్రయాణించారు. ఈ మార్గంలో కొత్తగా ప్రారంభించిన రైలు 13కిలోమీటర్లు విభాగంలో 6కిలోమీటర్లు మేర భూగర్భంలో నడవనున్నట్లు అధికారులు తెలిపారు. నమో భారత్ రైళ్లు భూగర్భ విభాగంలో నడపడం ఇదే తొలిసారని పేర్కొన్నారు.

**'ప్రధాని ఆ అపోహను తొలగించారు'**

ఢిల్లీ ప్రజల్లో ప్రధాని మోదీ ఉత్తేజాన్ని నింపారని బీజేపీ నేత కైలాశ్ గహ్లోత్ తెలిపారు. ఢిల్లీ ప్రజలు ఈసారి మార్పు కోరుకుంటున్నారని స్పష్టంగా తెలుస్తుందని అన్నారు. ప్రధాని మోదీ వచ్చి బీజేపీ సంక్షేమ పథకాలను నిలిపివేస్తుందని ఆప్ సృష్టించిన అపోహలను తొలగించారని పేర్కొన్నారు.

**అప్పుడు మాత్రమే కేంద్రంతో సంఘర్షణ : కేజ్రీవాల్**

ఆప్ సర్కార్ కేంద్ర ప్రభుత్వంతో ఘర్షణ పడి పదేళ్లు వృథాచేసిందన్న ప్రధాని మోదీ విమర్శలను ఢిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ తిప్పికొట్టారు. ఏదైనా పని జరగనప్పుడు మాత్రమే తాము సంఘర్షణపథం ఎంచుకున్నట్లు చెప్పారు. తమ పార్టీ నేతలను, ప్రభుత్వాన్ని వేధించిన విషయాలను దృష్టిలో పెట్టుకుని ఉంటే ఢిల్లీ మెట్రో, ఆర్ఆర్టీఎస్ ప్రారంభోత్సవాలు జరిగేవి కాదని కేజ్రీవాల్ తెలిపారు.

"ఆమ్ ఆద్మీ పార్టీ ఘర్షణ పడుతోందని ఆరోపణలు చేసేవారికి తాజా ప్రారంభోత్సవాలే సమాధానం. ఆమ్ ఆద్మీ పార్టీ కేవలం ఢిల్లీ ప్రజల కోసం పనిచేస్తుంది. మా పార్టీకి చెందిన ముఖ్యనేతలను జైలుకు పంపారు. తమపై జరిగిన వేధింపులను దృష్టిలో పెట్టుకుని ఉంటే ఢిల్లీ మెట్రో, ఆర్ఆర్టీఎస్ లైన్ పనులు, ప్రారంభోత్సవాలు జరిగేది కాదు. వేం జైలు నుంచి విడుదలయ్యాక ఏమైన జరగని ఢిల్లీ పనులు ఆగకూడదని చెప్పాం. అందుకోసం అవసరమైనప్పుడు వారి ముందు చేతులు చాచాం, కాళ్లూ పట్టుకున్నామనే విషయాన్ని సంయుక్తంగా జరిగిన అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు చాటుతున్నాయి. ఏదైనా పని జరగనప్పుడు మేం సంఘర్షణ మార్గం ఎంచుకున్నాం."

**౼అరవింద్ కేజ్రీవాల్, ఢిల్లీ మాజీ సీఎం**

**'దేశరాజధానిలో శాంతి భద్రతలు విఫలం'**

ప్రధాని మోదీ ప్రసంగంలో అరవింద్ కేజ్రీవాల్?ను దుర్భాషలాడడం తప్ప ఇంకేమీ లేదని ఆప్ అధికార ప్రతినిధి ప్రియాంక కక్కర్ ఎద్దేవా చేశారు. ఢిల్లీలో సగం పాలన కేంద్ర ప్రభుత్వం అధీనంలో ఉందని, దేశరాజధానిలో శాంతిభద్రతల బాధ్యత వారిదేనని తెలిపారు. గత రెండేళ్లలో ఢిల్లీలో శాంతిభద్రతలు ఎంతగా దిగజారిపోయాయో అందరూ చూస్తున్నారని విమర్శించారు.

# ఏపీ, తెలంగాణ కలిసి

# ప్రపంచంతో పోటీ పడాలి

ప్రముఖ సినీనటులు జయప్రద, జయసుధ, మురళీమోహన్, సాయికుమార్, నిర్మాత అశ్వినీదత్ తదితరులను సత్కరించారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. దివంగత నేత నందమూరి తారకరామారావు చేతులమీదుగా 30 ఏళ్ల కిందట ప్రారంభమైన ఈ సంస్థ 12వ ద్వైవార్షికోత్సవంలో పాల్గొనడం తనకు చాలా సంతోషంగా ఉందన్నారు. "ప్రపంచ వ్యాప్తంగా తెలుగువారి జనాభా 18కోట్ల మంది పైచిలుకు అని ఒక అంచనా. అయినా జాతీయ రాజకీయాలపై తెలుగువాళ్లం ప్రభావం చూపలేకపోతున్నాం"అని రేవంత్ అన్నారు. గతంలో నీలం సంజీవరెడ్డి, పీవీ నర్సింహారావు, ఎన్టీ రామారావు జాతీయ రాజకీయాల్లో కీలకంగా వ్యవహరించారని, ఆ తర్వాత వెంకటస్వామి, జైపాల్రెడ్డి, వెంకయ్యనాయుడు ప్రభావం చూపించారని గుర్తు చేశారు. రెండు, మూడు తరాలకు మధ్య.. చంద్రబాబు, వైఎసఆర్ ప్రభావం చూపించినా.. ప్రస్తుతం జాతీయ రాజకీయాల్లో తెలుగువారి పాత్ర సన్నగిల్లిందన్నారు. అయితే ఐటీ, ఫార్మా రంగాల్లో తెలుగువారు ఎందరో అత్యున్నత స్థాయిల్లో రాణిస్తున్నారని తెలిపారు.

దేశంలో 35 శాతం ఔషధాలు (బల్క్ డ్రగ్స్) హైదరాబాద్లోని తెలుగువారి కంపెనీల నుంచి ఉత్పత్తి అవుతున్నాయని చెప్పడానికి సంతోషిస్తున్నానన్నారు. నాడు ప్రధాని రాజీవ్గాంధీ ఈ దేశానికి కంప్యూటర్ను పరిచయం చేసి, సాంకేతిక రంగంలో దూసుకెళ్లగలిగేందుకు అవసరమైన పునాదులు నిర్మించారని చెప్పారు. దానిని అప్పటి ఉమ్మడి ఏపీ సీఎం నారా చంద్రబాబు అందిపుచ్చుకుని సైబరాబాద్ను ప్రపంచంతోనే పోటీపడే విధంగా తీర్చిదిద్దారని పేర్కొన్నారు. తర్వాత వైఎస్ దానిని మరింత ముందుకు తీసుకెళ్లారని వెల్లడించారు. "హైదరాబాద్ నగరాన్ని మహమ్మద్ కులీ కుతుబ్షా, సికింద్రాబాద్ను ఆంగ్లేయులు, నిజాం నవాబులు, సైబరాబాద్ను నారా చంద్రబాబునాయుడు, వైఎస్ రాజశేఖర్రెడ్డి నిర్మిస్తే.. అంతర్జాతీయ విమానాశ్రయానికి ఆనుకొని 30 వేల ఎకరాల్లో ఫోర్త్ సిటీ పేరుతో ఒక అత్యాధునిక మహానగరాన్ని నిర్మించడానికి తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. అంతర్జాతీయ స్థాయి నగరాలకు దీటుగా దీనిని రూపొందించడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నాం" అని రేవంత్ చెప్పారు.

**రాజకీయాల్లోకి వచ్చాకే విలువ తెలిసింది..**

చిన్నతనం నుంచి ఉన్నత విద్య వరకు ఆంగ్ల మాధ్యమంలో చదివిన తనకు రాజకీయాల్లోకి వచ్చాకే తెలుగు విలువ తెలిసిందని ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. తెలుగు భాష ఔన్నత్యాన్ని గుర్తించి.. ఇప్పుడు తన మనుమలకు తెలుగు నేర్పిస్తున్నట్లు తెలిపారు. మలేసియా ప్రతినిధుల నృత్య ప్రదర్శన, పద్యాల ఆలాపన ప్రేక్షకులను ఆకట్టుకుంది. కాగా, వ్యాఖ్యాతగా వ్యవహరించిన నటుడు బాలాదిత్య "తెలంగాణ ముఖ్యమంత్రి కిరణ్కుమార్..."అంటూ రేవంత్ సమక్షంలోనే తడబడ్డారు.

**హాలీవుడ్తో పోటీ పడుతున్న తెలుగు సినిమా**

తెలుగు సినిమా రంగం నేడు దేశంలోనే అగ్రగామిగా నిలిచిందని, హాలీవుడ్తో సైతం పోటీపడుతున్న సందర్భాలు చూస్తున్నామని సీఎం రేవంత్ ప్రశంసించారు. "రాజకీయాలు, ఆర్థిక, సామాజిక, సినీరంగాలలో రాణించడానికి ఏ భాషనైనా నేర్చుకోండి. కానీ, తోటి తెలుగువారితో మన మాతృభాషలోనే మాట్లాడండి. విదేశాల్లోని తెలుగు వారంతా తెలంగాణలో పరిశ్రమల ఏర్పాటుకు ఆలోచన చేయాలి. తెలంగాణ రైజింగ్ నినాదంతో రాబోయే 25 ఏళ్లకు తగిన ఒక అభివృద్ధి ప్రణాళికను సిద్ధం చేసుకుంటున్నాం. దేశ విదేశాల్లో వివిధ రంగాల్లో రాణిస్తున్న తెలుగువారంతా తెలంగాణ అభివృద్ధిలో భాగస్వామ్యం కండి. పెట్టుబడులు పెట్టండి. అందుకు అవసరమైన అనుమతులన్నింటినీ సింగిల్ విండోలో ఇచ్చే బాధ్యత నాది" అని రేవంత్ అన్నారు. ప్రభుత్వ ఆదేశాలను వీలైనంత వరకు తెలుగులో వెలువరించేందుకు ప్రయత్నిస్తామని ప్రకటించారు. అంతకుముందు ప్రపంచ తెలుగు సమాఖ్య ప్రధాన కార్యదర్శి నార్నే విజయలక్ష్మి మాట్లాడుతూ... ఈ కాలానికి తగినట్టుగా పెద్ద బాలశిక్షను సవరించి, ప్రాథమిక స్థాయి విద్యాబోధనలో భాగం చేయాలని సీఎంను కోరగా.. తప్పకుండా విద్యా కమిషన్ దృష్టికి తీసుకెళ్తామని రేవంత్ తెలిపారు. ప్రపంచ తెలుగు సమాఖ్య మహాసభలు నిర్వహించిన ఇందిరాదత్ను ప్రశంసించారు.

# కేసీఆర్ రైతుబంధువు ..

# రేవంత్ రాబందు : కేటీఆర్

డిక్లరేషన్ కాదు కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చే గ్యారెంటీ అని రాహుల్ గాంధీ అన్నారని కేటీఆర్ గుర్తుచేశారు. రైతు భరోసా 12 వేలకు కుదించి సంబరాలు చేయాలని కాంగ్రెస్ అంటోంది.. కానీ ఎందుకు సంబరాలు చేయాలి.. రైతన్నలకు 15000 ఇస్తామని చెప్పి కోతలు పెట్టినందుకా అని ప్రశ్నించారు. ఎన్నికల్లో ఓట్ల కోసం మాయమాటలు చెప్పి మోసం చేసినందుకు పాలాభిషేకాలు చేయాలా అని నిలదీశారు. కాంగ్రెస్ అబద్దాలకు డిక్షనరీలో కొత్త పదాలు కనిపెట్టాలని ఎద్దేవా చేశారు.

రైతు రుణమాఫీ, రైతుబంధుకు కేసీఆర్ లక్ష కోట్లు ఖర్చు పెట్టారని కేటీఆర్ తెలిపారు. కేసీఆర్ రైతుబంధుగా నిలిచారు కానీ.. రేవంత్ రెడ్డి రాబందుగా మిగులుతారని విమర్శించారు. రాహుల్ గాంధీకి తెలంగాణకు వచ్చే దమ్ము ఉందా అని ప్రశ్నించారు. ఎన్నికల ప్రచారంలో డిసెంబర్ 3కు ముందు తీసుకుంటే 10 వేలు, తరువాత 15 వేలు రైతు భరోసా అన్న కాంగ్రెస్ నేతల మాటలు ఎక్కడ పోయాయని నిలదీశారు. గతంలో ఇచ్చిన పదివేలనే బిచ్చం అన్న రేవంత్.. మరి నువ్వు పెంచిన వెయ్యి రూపాయలు ఏంటి? ముష్టి వేస్తున్నావా అని మండిపడ్డారు.

ఓడ దాటే దాక ఓడ మల్లన్న.. ఓడ దాటాక బోడి మల్లన్న.. ఇదే కాంగ్రెస్ తీరు అని కేటీఆర్ ఎద్దేవా చేశారు. రేవంత్ నుంచి రాహుల్ దాకా రైతులకు చెప్పిందేంటి? చేసిందేంటి అని ప్రశ్నించారు. ఇచ్చిన మాట తప్పడమే ఇందిరమ్మ రాజ్యమా అని నిలదీశారు. దీనికి రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రైతాంగానికి తీరని ద్రోహం చేసినందుకు తెలంగాణ ప్రజాక్షేత్రంలో రేరవంత్ రెడ్డి ముక్కు నేలకు రాయాలని అన్నారు. నమ్మించి నయవంచన చేసినందుకు రాహుల్ గాంధీ 70 లక్షల మంది రైతులకు క్షమాపణలు చెప్పాలన్నారు. మ్యానిఫెస్టోలో రైతులకిచ్చిన ప్రధాన హామీని నిలబెట్టుకోనందుకు ముఖ్యమంత్రి ముందుగా రాష్ట్ర రైతాంగం ముందు లెంపలేసుకోవాలని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ నాయకులు రైతుభరోసాపై మాట మార్చినందుకు ప్రజాక్షేత్రంలో ముక్కు నేలకు రాయాలన్నారు.

# నలుగురు మావోయిస్టుల ఎన్కౌంటర్

నారాయణపుర్, దంతేవాడ జిల్లా సరిహద్దుల్లోని దక్షిణ అబుజ్మాడ్లోని అటవీ ప్రాంతంలో శనివారం సాయంత్రం భద్రతా దళాల జాయింట్ టీమ్ కూంబింగ్ చేపట్టింది. ఈ సమయంలోనే మావోయిస్టులు, పోలీసులపైకి కాల్పులకు పాల్పడ్డారు. దీనితో భద్రతా దళాలు ఎదురుకాల్పులు జరిపి, నలుగురు మావోయిస్టులను హతమార్చినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఎదురు కాల్పుల్లో జిల్లా రిజర్వ్ గార్డ్ (డీఆర్జీ)కి చెందిన ఒక హెడ్ కానిస్టేబుల్ కూడా మృతి చెందినట్లు పేర్కొన్నారు. ఘటన స్థలంలోని ఏకే-47 రైఫిల్, సెల్ఫ్ లోడింగ్ రైఫిల్ (ఎస్ఎల్ఆర్), సహా పలు ఆటోమేటిక్ ఆయుధాలను భద్రతా దళాలు స్వాధీనం చేసుకున్నాయి. ప్రస్తుతం ఆ ప్రాంతంలో మావోయిస్టుల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని అధికారులు వెల్లడించారు.

**మావోయిస్టులు ఏరివేత**

ఛత్తీస్గఢ్లో మావోయిస్టుల ప్రాబల్యం ఎక్కువగా ఉంది. అందుకే వారిని తుదముట్టించేందుకు భద్రతా దళాలు స్పెషల్? ఆపరేషన్స్? చేపట్టాయి. అందులో భాగంగానే భారీగా కూంబింగ్ నిర్వహిస్తున్నారు. నవంబర్లోనూ సుక్మా జిల్లాలో జరిగిన భారీ ఎన్?కౌంటర్?లో పది మంది మావోయిస్టులు మృతిచెందారు. ఆటోమేటిక్ రైఫిల్స్ సహా పలు ఆయుధాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అదే నెలలో నారాయణపుర్లోని అబూజ్మాడ్ అటవీ ప్రాంతంలో మావోయిస్టులకు, జవాన్లకు మధ్య జరిగిన ఎదురకాల్పుల్లో ఐదుగురు నక్సలైట్లు హతమయ్యారు.

**2026 నాటికి మావోయిస్టు రహిత దేశంగా భారత్!**

భారతదేశంలో మావోయిస్టులను పూర్తిగా అంతమొందించడానికి కేంద్ర ప్రభుత్వం నిర్ణయించుకుంది. 'మావోయిస్టు తీవ్రవాదం తుది దశకు చేరుకుందని, 2026 మార్చి నాటికి మావోయిస్టు రహిత దేశంగా మారుతుందని' కేంద్రం హోం శాఖ మంత్రి అమిత్ షా గతంలో పేర్కొన్నారు. మోదీ ప్రభుత్వ వ్యూహం వల్లే మావోస్టుల తీవ్రవాదం హింస 72 శాతానికి తగ్గిందని అన్నారు. ఛత్తీస్గఢ్లోని మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాలపై ప్రత్యేకంగా దృష్టిపెట్టినట్లు అమిత్? షా తెలిపారు.

# ఐదో వంతు భారతీయులకే

ఇందులో ఇన్ఫోసిస్కు 8,140, టీసీఎస్కు 5,274, హెచ్సీఎల్కు 2,953 వీసాలు దక్కాయి. మొత్తంపై అమెజాన్ కామ్ సర్వీసెస్ ఎల్ఎల్సీకి అత్యధికంగా 9,265 దక్కగా రెండో స్థానంలో ఇన్ఫోసిస్, 6,321తో కాగ్నిజెంట్ మూడో స్థానంలో నిలిచాయి. భారత్కు చెందిన విప్రోకు 1,634, టెక్ మహీంద్రాకు 1,199 వీసాలు మంజూరయ్యాయి. అమెరికా కేంద్రంగా పనిచేస్తున్న కంపెనీలు తమ సంస్థలలో విదేశీ నిపుణులను తాత్కాలికంగా నియమించుకోవడానికి ఈ హెచ్1బీ వీసాలను జారీ చేస్తారు. ఈ వీసాల ద్వారా భారత్, చైనాకు చెందిన టెక్ నిపుణులు ఎక్కువగా ప్రయోజనం పొందుతున్నారు.

**హెచ్1బీ వీసాలకు కొత్త నిబంధనలు**

వీసాల జారీలో 2025లో కొత్త నిబంధన అమల్లోకి వచ్చింది. హెచ్1బీ వీసా కోసం వ్యవస్థాపకులు తమను తాము స్పాన్సర్ చేసుకునేందుకు ఈ నిబంధన అనుమతి ఇస్తుంది. యూఎస్లో టెక్ కంపెనీని స్థాపించే వ్యవస్థాపకులు వీసా కోసం అర్హత ప్రమాణాలు, స్వీయ జ్ఞానం కలిగి ఉంటే స్వీయ స్పాన్సర్ చేయవచ్చు. ఇప్పటివరకు స్పాన్సరింగ్ సంస్థలలో ఉద్యోగం చేస్తే తప్ప హెచ్1బీ వీసాలకు అర్హులుగా పరిగణించే వారు కాదు. స్వతంత్రంగా వ్యాపారాలను ప్రారంభించాలనుకునే వారికి ఉపాధి అనుమతి పొందడం కష్టంగా ఉండేది.

**న్యూజిలాండ్ వీసా నిబంధనలు సరళతరం**

న్యూజిలాండ్లో ఉద్యోగావకాశాల కోసం ఎదురు చూస్తున్న భారతీయులకు ఇది శుభవార్త! ఉద్యోగులు, కార్మికుల కొరత వేధిస్తుండటంతో వీసా నిబంధనలను న్యూజిలాండ్ సరళతరం చేసింది. వీసా దరఖాస్తుదారులకు ఉండవలసిన వర్క్ ఎక్స్పీరియెన్స్ను మూడేళ్ల నుంచి రెండేళ్లకు తగ్గించింది. అనుభవజ్ఞులైన సీజనల్ వర్కర్స్ కోసం మూడేళ్ల మల్టీ ఎంట్రీ వీసాను, తక్కువ నైపుణ్యంగల కార్మికుల కోసం ఏడు నెలల సింగిల్ ఎంట్రీ వీసాను జారీ చేయాలని నిర్ణయించింది.


సీజనల్ లేబర్ డిమాండ్ను అధిగమించడం కోసం ఈ చర్యలను చేపట్టింది. వర్కర్లకు వేతనాలు చెల్లించే విషయంలో యజమానులపై ఉన్న నిబంధనలను కూడా సరళతరం చేసింది. దీంతో వేతనాల విషయంలో యాజమాన్యాలకు స్వేచ్ఛ లభిస్తుంది. లెవెల్ 4 లేదా 5 ఉద్యోగాల కోసం స్థానికులను నియమించుకునేందుకు ప్రయత్నిస్తున్నట్లుగా యాజమాన్యాలు చెప్పుకోవడానికి గతంలో ఉన్న కఠినమైన నిబంధనలను న్యూజిలాండ్ ప్రభుత్వం తొలగించింది.

# రష్యాకు ఉక్రెయిన్ షాక్!

- **కుర్స్లో ఆకస్మిక ఆపరేషన్**
- **అణు విద్యుత్తు ప్లాంట్ స్వాధీనం!**

మాస్కో, జనవరి 5: రష్యాతో జరుగుతున్న భీకర యుద్ధంలో ఉక్రెయిన్ బలగాలు మెల్లగా పుంజుకుంటున్నాయి. రష్యా ఆధీనంలోని 'కుర్స్' ప్రాంతంలోని కొన్ని గ్రామాల్లోకి ప్రవేశించిన ఉక్రెయిన్ బలగాలు, ఇక్కడ చేపట్టిన మిలటరీ ఆపరేషన్ సక్సెస్ అయినట్టు అంతర్జాతీయ మీడియాలో వార్తలు వెలువడ్డాయి. కుర్స్ న్యూక్లియర్ పవర్ ప్లాంట్ను ఉక్రెయిన్ బలగాలు తమ ఆధీనంలోకి తీసుకున్నట్టు తెలిపాయి. దక్షిణ కుర్స్ ప్రాంతంలో రెండు రోజులుగా జరుగుతున్న ఘర్షణల్లో తమ సైనికులు భారీగా విరుచుకుపడటంతో అక్కడి బలగాలకు భారీ ప్రాణ నష్టం వాటిల్లిందని జెలెన్స్కీ చెప్పారు. 'గత రెండు రోజులుగా కుర్స్ ప్రాంతంలోని మఖ్నోవ్కా గ్రామ సమీపంలో జరుగుతున్న యుద్ధంలో మా బలగాలు పైచేయి సాధిస్తున్నాయి.

ఇది యుద్ధంలో మాకు మరో ముఖ్యమైన ముందడుగు' అని జెలెన్స్కీ అన్నారు. దీంతో ఉక్రెయిన్ బలగాలు రష్యాలోకి మరింత ముందుకు వెళ్లేందుకు మార్గం సుగమమైందని నిపుణులు భావిస్తున్నారు. ఇది ఒక విధంగా రష్యా మిలటరీకి



షాక్ లాంటిదేనని ఉక్రెయిన్ అధికారులు, రష్యన్ బ్లాగర్స్ చెబుతున్నారు. దక్షిణ కుర్స్లోని బోల్షో సోల్డాస్కో అనే గ్రామంలో ముందుకు వెళ్తున్న ఉక్రెయిన్ మిలటరీ వీడియో ఫుటేజీలు బయటకు వచ్చాయి.

కుర్స్ ప్రాంతంలో చేపట్టిన మిలటరీ ఆపరేషన్ సక్సెస్ అయినట్టు జెలెన్స్కీ కార్యాలయం హెడ్ ఆండ్రియా యెర్మాక్ మీడియాకు తెలిపారు. ప్రధానంగా కుర్స్ ప్రాంతంలో గత ఆరు నెలలుగా ఉక్రెయిన్ భీకర పోరు సాగిస్తున్నది. రష్యా ఆధీనంలోకి వెళ్లిన తర్వాత.. తిరిగి 40శాతం భూభాగాన్ని ఉక్రెయిన్ మిలటరీ స్వాధీనం చేసుకున్నట్టు వార్తలు వెలువడ్డాయి.

# సంపాదకీయం

## గుర్తింపునకు నోచని అదృశ్యయోధులు..

భారతదేశంలోని సందడిగా ఉండే నగరాలలోని నిశ్శబ్ద సందులలో, వ్యర్థాల్ని ఉత్పత్తి చేసేవారికి, సేకరించేవారికి మధ్య ఒక విచిత్రమైన సామరస్యం ఉంది. మనలో చాలా మంది మన ఇళ్లల్లో హాయిగా కూర్చుని, ఆహారాన్ని ఆర్డర్ చేస్తూ లేదా ఆన్‌లైన్‌లో షాపింగ్ చేస్తుంటే, శ్రామికుల సైన్యం మాత్రం మన అవసరాల్ని చిత్తశుద్ధితో, శ్రద్ధగా నెరవేరుస్తున్నారు. వారే.. డెలివరీ బాయ్‌లు, రాగ్ పికర్‌లు. వీరు సమాజపు చివరి అంచులో పనిచేస్తున్న రెండు విభిన్న వర్గాలకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఇందులో ఒక వర్గం వస్తువుల్ని మనకు చేరేలా చేస్తుంటే... మరో వర్గం వాటి నుండి మనం ఉత్పత్తి చేసే వ్యర్థాల నిర్వహణ బాధ్యతను తీసుకుంటోంది. వీరు లేని మన జీవితాలను ఒక్కసారి ఊహించుకోండి. ఒక బటన్ లేదా స్క్రీన్‌పై నొక్కిన ప్రతి క్లిక్ వెనుక, వారు మన అవసరాలను తీర్చడానికి గడియారంతో పోటీపడుతూ పరుగెత్తడం వంటివి మనకు కన్పిస్తాయి. ఇలా దేశంలో పట్టణ ఆర్థిక వ్యవస్థ ఈ గిగ్ వర్కర్లపై ఎక్కువగా ఆధారపడుతోంది, కానీ వారికి తగిన గుర్తింపు లభించడం లేదు. జొమాటో, స్విగ్గీ వంటి ప్లాట్‌ఫారమ్‌లు తమ కస్టమర్ల కోసం దాదాపు అరకోటి మందికి పైగా ఫుడ్ డెలివరీ సిబ్బందిని నియమించుకోగా, ఫ్లిప్‌కార్ట్, అమెజాన్ లాంటివి ఈ-కామర్స్ డెలివరీ కంపెనీల్లో అంతకు మించిన సంఖ్యలో పని చేస్తున్నారు. ఈ వ్యక్తులలో చాలా మంది ఉన్నత విద్య డిగ్రీలను కలిగినవారు ఉన్నారు, అయినప్పటికీ నిరుద్యోగం అత్యధికంగా ఉండటంతో డ్రైవింగ్ లైసెన్స్, స్మార్ట్‌ఫోన్ కలిగి ఉండటం వంటి కనీస అర్హతలతో శీఘ్ర ఆదాయాల ఆకర్షణ డెలివరీ ఉద్యోగాల వేగవంతమైన పెరుగుదలకు దారితీసింది.

అయితే, డెలివరీ బాయ్‌ల జీవితాలు అంత తేలికగా లేవు. వారు తరచుగా సమయపాలన పాటిస్తూ, బిజీగా వీధుల్లో ప్రయాణిస్తూ, రోజుకు 12 గంటల కంటే ఎక్కువే పనిచేస్తున్నారు. మన సౌకర్యం, సంతృప్తి కోసం శారీరక, మానసిక ఆరోగ్య సవాళ్లను వీరు ఎదుర్కోవాల్సి వస్తోంది. కానీ వీరి పోరాటాలు పెద్దగా గుర్తింపునకు నోచుకోవడం లేదు. పైగా చాలా మంది చాలీచాలని జీతంతో జీవితాల్ని నెట్టుకొస్తున్నారు. ఇవి తరచుగా వారిని ఆర్థిక అభద్రత భావంలోకి నెట్టివేస్తుంటాయి. వారు తమకు తాము నిలదొక్కుకోవడానికి, వ్యవస్థలో మను గడ కోసం రోజువారీ పోరాటాన్ని చేస్తుంటారు. వారు అసంఘటితంగా దోపిడీకి గురవుతూ, తగిన గుర్తింపు లేకుండా బతుకులీడుస్తున్నారు. ఇక మరోవర్గం రాగ్‌పికర్లు. వీరు మనం వదిలిపెట్టిన వ్యర్థాలను సేకరిస్తూ దానితో ఏర్పడే గజిబిజిని శుభ్రం చేయడానికి అవిశ్రాంతంగా పనిచేస్తుంటారు. డెలివరీ బాయ్‌ల మాదిరిగానే, రాగ్‌పికర్‌లు భారతదేశంలోని పట్టణ, గ్రామీణ పర్యావరణ వ్యవస్థల్లో అంతర్భాగమైనప్పటికీ వీరు పెద్దగా గుర్తించబడని వర్గం. ఈ వర్గం చెత్త పోగుల్ని జల్లెడ పడుతూ, మన వ్యర్థాలు పర్యావరణాన్ని ముంచెత్తకుండా నిరోధిస్తారు. అయితే వీరందరూ తగిన భద్రత, రక్షణ లేకుండానే గణనీయమైన భాగాన్ని నిర్వహిస్తుంటారు. వీరి సంఖ్య దేశవ్యాప్తంగా 1.5 నుండి 4 మిలియన్లకు పైనే.. వ్యర్థాల్ని తగ్గించడంలో, వనరుల్ని పునరుద్ధరించడంలో పర్యావరణ పరిశుభ్రతను నిర్వహించడంలో వీరు కీలక పాత్ర పోషిస్తున్నారు.

అయితే, ఈ రెండు వర్గాలు వారి అమూల్యమైన సహాయ సహకారాలు అందిస్తున్నప్పటికీ, వారు మాత్రం సమాజపుటంచులలో జీవనాన్ని కొనసాగిస్తున్నారు. అనారోగ్యం పాలు కావడం, వివక్ష, సామాజిక బహిష్కరణ వంటి వాటితో పోరాడుతున్నారు. ప్రమాదకర పదార్థాలకు ప్రతిరోజూ చేరువగా సంచరించడం వల్ల శ్వాసకోశ వ్యాధులు, ఇన్ఫెక్షన్లు వంటి అనారోగ్య పరిస్థితులకు దారితీస్తుంది. వ్యర్థాల నిర్వహణలో వారి పాత్ర కీలకమైనప్పటికీ, వారు తక్కువ స్థాయిలో గుర్తింపు, భద్రతను పొందుతున్నారన్నది నిష్టుర సత్యం. వ్యర్థాల బరువుతో కుంగిపోతున్న పట్టణ, పల్లె ప్రాంతాలలో వీరు తమదైన పనితీరుతో సాంత్వన సమకూర్చేందుకు ప్రయత్నిస్తున్నప్పటికీ, వారు శ్రామిక శక్తిలో అత్యంత నిర్లక్ష్యం చేయబడిన విభాగాలలో ఒకటిగా మిగిలిపోయారు. ప్రభుత్వం, సమాజం రెండింటి నుండీ వారికి తగిన మద్దతు లభించడం లేదు. ఆర్థిక వ్యవస్థలోని అనధికారిక, అసంఘటిత రంగాలలో పనిచేస్తున్న ఈ రెండూ వర్గాలు కార్మిక రక్షణలు, సామాజిక భద్రతా ప్రయోజనాలు ప్రాథమిక చట్టపరమైన హక్కుల వంటి వాటికి దూరంగానే వుంటున్నారు. వాతావరణ పరిస్థితులు, సెలవులు లేదా ఇతర సామాజిక అంశాలతో సంబంధం లేకుండా అవిశ్రాంతంగా వీరు పనిచేస్తూనే వుంటారు. వీరికి తగిన కార్మిక చట్టాలు వర్తించేలా చర్యలు తీసుకుంటే తప్ప దోపిడీకి గురవుతున్న వీరికి తగిన భద్రత లభించదనే చెప్పాలి. ఆకస్మిక తొలగింపునకు గురవుతున్నందున వీరికి ఉద్యోగ భద్రత కల్లే. ఇక రాగ్‌పికర్‌లైతే గుర్తింపునకు నోచుకోరు సరికదా, సమాజంలో వీరు బహిష్కృతులుగా పరిగణించబడుతున్నారు. శౌర్యం, త్యాగం, కృషి వంటి సంప్రదాయాల్ని గర్వించే మనదేశంలో, మనం సైనికులు, రైతులు, స్వాతంత్ర్య సమరయోధుల్ని గౌరవిస్తాం. అలాగే మన సమాజాన్ని నిలబెట్టే కొత్త తరహా సైనికులను కూడా మనం గుర్తించాల్సిన అవసరం వుంది. వీరు ఆధునిక భారతదేశానికి అపూర్వమైన హీరోలు.. వారు యూనిఫారాలు ధరించకపోవచ్చు, ఆయుధాలను కలిగి ఉండకపోవచ్చు, వారు ట్రాఫిక్, టైం, ఆకలి, ఆరోగ్యం వంటి ప్రమాదాలకు వ్యతిరేకంగా రోజూ పోరాడుతూనే ఉన్నారు. వారి సహకారాన్ని గుర్తించాల్సిన సమయం ఇది. మెరుగైన వేతనం, మెరుగైన పని పరిస్థితులతో పాటు ఇప్పటివరకూ సమాజం నిరాకరించిన గౌరవం గుర్తింపునకు ఈ కార్మికులు అర్హులు. వారు లేకుంటే, మన నగరాలు స్తంభించిపోతాయి. మన ఇళ్లు వ్యర్థాలతో పొంగిపొర్లుతాయి. వీరు భారతదేశ ముఖచిత్రంలో కన్పించని హీరోలు. ఈ కార్మికులు నిర్లక్ష్యానికి గురికాకుండా చూసుకోవడం అత్యంత కీలకం. వారు అవిశ్రాంతంగా పనిచేసే అంతర్గత సైనికులు.. వారికి మన కృతజ్ఞతే కాదు.. మన మద్దతుకు గుర్తింపునకు కూడా అర్హులేనన్న మాట అక్షర సత్యం.

# భారత స్వాతంత్ర్య సమరానికి పునాది బారక్‌పూర్‌లో సిపాయిల తిరుగుబాటు

1824 బారక్‌పూర్ తిరుగుబాటు బ్రిటిష్ పాలనపై భారతీయుల అసంతృప్తికి ప్రతీకగా నిలిచింది. 1857లో భారతదేశంలో జరిగిన మొదటి స్వాతంత్ర్య సమరంలో బారక్‌పూర్ తిరుగుబాటు ఒక ప్రధాన ఘట్టంగా నిలిచింది. బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీ పాలనకు వ్యతిరేకంగా విరుచుకుపడిన ఈ తిరుగుబాటు, భారతీయులలో స్వాతంత్ర్య భావనను రగిలించిన మొదటి ప్రణాళికాత్మక ఆందోళనగా ప్రసిద్ధి చెందింది. బారక్‌పూర్‌లోని సైనిక స్థావరంలో 1824 నవంబర్ 2నజరిగిన ఈ తిరుగుబాటు, తరువాత జరిగిన దేశవ్యాప్త 1857 సిపాయిల తిరుగుబాటుకు ఆజ్యం పోశింది. తిరుగుబాటు పుట్టుకకు ప్రధాన కారణాలు: ప్రధానంగా గ్రీజు కాట్రిడ్జ్‌ల సమస్య. బ్రిటిష్ పాలకులు సైన్యంలో కొత్త రకం రైఫిల్‌లను ప్రవేశపెట్టడం ప్రారంభించారు. ఈ రైఫిల్‌లకు ఉపయోగించే కాట్రిడ్జ్‌లు గొడ్డు మాంసం మరియు పంది మాంసం కొవ్వుతో తయారు చేయబడ్డాయి. సిపాయిలు ఈ కాట్రిడ్జ్‌లను నోటితో పీక్కునే పరిస్థితి ఉండటంతో, హిందువులకు పవిత్రమైన గొడ్డు మరియు ముస్లింలకు పవిత్రమైన పంది మాంసం ఉన్న కాట్రిడ్జ్‌లు అనుచితంగా భావించారు. ఈ విధానం వారి మత విశ్వాసాలకు, అభిమానాలకు విరుద్ధంగా ఉండటం, సైనికులను కదిలించిన ప్రధాన కారణంగా మారింది. సామాజిక-ఆర్థిక అసంతృప్తి: బ్రిటిష్ పాలన కింద భూమి కోల్పోవడం, అధిక పన్నుల భారం, సామాజిక అసమానతలు ప్రజల్లో తీవ్ర అసంతృప్తికి దారితీశాయి. బ్రిటిష్ వారు తీసుకున్న అనేక సామాజిక, ఆర్థిక సంస్కరణలు భారతీయుల సంప్రదాయాలకు విరుద్ధంగా ఉండడంతో, ప్రజలు ఆర్థికంగా మరియు సామాజికంగా నష్టపోయారు. ఈ అసమానతలు ప్రజలను తిరుగుబాటుకు దారితీశాయి. బ్రిటిష్ విధానాలు మరియు చట్టాలు: బ్రిటిష్ పాలకులు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను అపహాస్యం చేయడం భారతీయులలో ఆగ్రహాన్ని రగిలించింది. హిందూ, ముస్లిం సమాజాలను అవమానించే విధంగా అనేక చట్టాలు తెచ్చారు.



వితంతు వివాహాలు, సతీ నిషేధం వంటి సమాజానికి విరుద్ధమైన విధానాలు భారతీయులలో అసంతృప్తికి కారణమయ్యాయి. సైనిక ఫిర్యాదులు: బ్రిటిష్ సైన్యంలో భారతీయ సిపాయిలకు తగిన వేతనం లేకపోవడం, ప్రమోషన్‌లలో వివక్ష ఉండటం, వలస పాలకుల పట్ల సైనికులకు వ్యతిరేకత కలిగించే ప్రధాన కారణాలుగా నిలిచాయి. అనేక సందర్భాలలో సైనికుల ఫిర్యాదులను పట్టించుకోకపోవడం, వారిలో అసంతృప్తి పెంచింది.

మంగళ పాండే వీరోచిత కృషి

1857 మార్చి నెలలో బారక్‌పూర్ లోని సిపాయి మంగళ పాండే గ్రీజు కాట్రిడ్జ్‌లను ఉపయోగించడానికి నిరాకరించాడు. స్వతహాగా తన మత విశ్వాసాల కోసం నిలబడిన ఆయన, బ్రిటిష్ అధికారిని తనకు తానే ప్రతిఘటించాడు. ఈ చర్య బారక్‌పూర్ తిరుగుబాటుకు నాంది పలికింది. మంగళ పాండేను బ్రిటిష్ వారు మరణశిక్ష విధించి ఉరి తీశారు. అయినప్పటికీ, ఆయన వీరోచిత పోరాటం సిపాయిలలో విస్తృతంగా ఆకర్షణ కలిగించి, బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా విస్తృత స్థాయిలో తిరుగుబాటుకు ప్రేరణ ఇచ్చింది.

బారక్‌పూర్ తిరుగుబాటుకు ప్రభావం

1857 సిపాయిల తిరుగుబాటు: బారక్‌పూర్ తిరుగుబాటు దేశవ్యాప్తంగా భారతీయులలో తిరుగుబాటుకు మేల్కొలుపు కలిగించింది. సిపాయిల తిరుగుబాటు ఈస్ట్ ఇండియా కంపెనీ పాలనకు భారీ సవాల్‌గా మారి, బ్రిటిష్ పాలకులను కుదిపేసింది.

బ్రిటిష్ పాలనలో మార్పులు: ఈ తిరుగుబాటు తర్వాత బ్రిటిష్ పాలకులు భారతీయుల సంస్కృతిని గౌరవించడం ప్రారంభించారు. బ్రిటిష్ ప్రభుత్వం భారతీయుల మనోభావాలకు అనుగుణంగా అనేక సంస్కరణలను తీసుకురావాల్సిన అవసరం ఉందని గ్రహించింది.

భారత స్వాతంత్ర్య ఉద్యమానికి పునాది: బారక్‌పూర్ తిరుగుబాటు భారత స్వాతంత్ర్య పోరాటానికి దారితీసిన మొదటి ప్రణాళికాత్మక చర్యగా నిలిచింది. ఈ సంఘటన భారతీయులలో దేశభక్తిని, స్వాతంత్ర్య తాలూకు ప్రాధాన్యతను పెంచింది.

1857లో బారక్‌పూర్ తిరుగుబాటు భారతీయుల చరిత్రలో ఒక ముఖ్యమైన ఘట్టం. భారతదేశంలో మొదటి స్వాతంత్ర్య యుద్ధం భారతీయుల ఆత్మాభిమానం, అసంతృప్తిని ప్రతిబింబిస్తుంది. దేశంలోని ప్రజలు, సైనికులు బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా నిలబడే శక్తిని పొందారు. ఈ తిరుగుబాటు భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమానికి మార్గదర్శకంగా మారింది.



రామ కిష్టయ్య సంగన భట్ల...

# తెలుగువారికి బృహత్సంహితలు

## పానుగంటి సాక్షి వ్యాసాలు

పానుగంటి ప్రతిభ అనన్యం. ప్రజ్ఞ బహుముఖీనం, నాటకకర్తగా, వ్యాసరచయితగా ఆయన పేరు సుస్థిరం. ప్రక్రియ ఏదైనా ఆయన రచనలకు హాస్యం ఆలంబనం. పదాలు గుప్పించడంలోను, ఒకమాటకు పది మాటలు వాడి వ్యంగ్యాన్ని, వర్ణనను, హాస్యాన్ని రంగరించడంలోను ఆయనకు ఆయనే సాటి. సాక్షి వ్యాసాల శైలి వరద గోదావరిలాగా ఝరీవేగంతో పరుగులెట్టేది. కొందరు ఆయనను "ఆంధ్రా అడిసన్" అంటారు. మరికొందరు ఆయనను "ఆంధ్రా షేక్స్పియర్" అంటారు. గ్రాంథిక భాషలో సామాజిక రుగ్మతలను ఎండగడుతూ ఆయన రాసిన సాక్షి వ్యాసాలు తెలుగు సాహితీ వినీలాకాశంలో ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించు కున్నాయి. ఆయన రాసిన నాటకాలు కూడా ఆనాటి సాహితీ అభిమానుల ఆదరణను పొందాయి. " పాను గంటి సాక్షి వ్యాసాలు చదవడం మాననంటి.. ఎంచేతనంటే వాటిలో పేను లాంటి భావానికాయన ఏను గంటి రూపాన్నియ్యడం నేనుగంటి" అని శ్రీశ్రీ సైతం కొనియాడిన మేటి సాహితీ శిఖరం పానుగంటి. పానుగంటి లక్ష్మీ నరసింహారావు తెలుగు సాహితీవేత్త. తెలుగు సాహిత్యానికి అనేక అమూల్యా భరణాలు అందించిన నరసింహారావును పాఠక లోకం 'కవిశేఖరుడ'నీ, 'అభినవ కాళి దాసు' అనీ బిరుదులతో అభినందించింది. నవంబరు 2, 1865వ తేదీన రాజమహేంద్రవరం తాలూకా సీతానగరంలో రత్నమాంబ, వెంకట రమణయ్య దంపతులకు జన్మించారు. 1884లో మెట్రిక్యులేషన్, 1886లో ఇంటర్, 1888లో బి.ఎ. పరీక్షలలో ఉత్తీర్ణు లైనారు. పెద్దాపురం హైస్కూలులో ఉపాధ్యాయుడిగా చేరిన పాను గంటి, ఆ రోజుల నుండే తన రచనా వ్యాసంగాన్ని ప్రారంభించారు. అయితే ఉపాధ్యాయుడిగా తన సంపాదన చాలక పోవడంతో తొలుత లక్ష్మీనరసాపురం సంస్థానంలో దివానుగా చేరారు. ఆ తర్వాత ఉర్లాం, అనెగొంది, పిఠాపురం మొదలైన సంస్థానాల్లో కూడా పనిచేశారు. ఆయన లక్ష్మీ పురం జమిందారిణి రావు చెల్లయమ్మ గారి దివానుగా చేరారు. ఆరు సంవత్సరాల తర్వాత అభిప్రాయ భేదాల మూలంగా ఉద్యోగం మాని వేశారు. తరువాత ఉర్లాము సంస్థానం లోను, బళ్ళారి జిల్లాలోని ఆనెగొంది సంస్థానంలోను దివానుగా కొంత కాలం పనిచేశారు. పిఠాపురం మహారాజా శ్రీ సూర్యారావు బహదూరు పానుగంటి రచనల గురించి వినగా, రాజాకు మైనారిటీ తీరగా రాజ్యాధికారం చేపట్టిన తర్వాత పంతులు గారిని 1915-16 మధ్య 'నాటక కవి'గా తమ ఆస్థానంలో నియమించారు. ఆయన కోరికపై అనేక నాటకాలు వ్రాసారు. వాటి నన్నింటిని మహా రాజుగారే అచ్చు వేయించారు. పానుగంటి వారి రచనలల్లో ప్రముఖ మైనవి సాక్షి వ్యాసాలు. సువర్ణముఖి, ఆంధ్రపత్రిక లలో 1913 నుండి 1933 మధ్యకాలంలో ప్రచురించ బడ్డాయి. వ్యాసాలన్నీ అచ్చమైన గ్రాంథిక భాషలో ఉన్నా, వ్యవహారానికి దగ్గరగా ఉండే శైలితో రాయడం రచయిత ప్రత్యేకత. వినోద ప్రధానశైలిలో రాస్తూ.. ఆనాటి సామాజిక రుగ్మతలను ఎండ గట్టడం ఈ వ్యాసాల ప్రధాన ఉద్దేశం. 1711 - 12 లో స్పెక్టేటర్ అనే ఆంగ్ల పత్రికలో జోసెఫ్ అడ్డిసన్, రిచర్డ్ స్టీల్ వ్రాసిన స్పెక్టేటర్ పేపర్స్ వ్యాసాలతో ప్రేరణ పొందిన పానుగంటి ఈ వ్యాసాలను రాశారంటారు. ఈ వ్యాసాలలో కాలాచార్యుడు, జంఘాల శాస్త్రి, వాణీదాసు, బొర్రయ్య శెట్టి అనే పాత్రల ద్వారా సామాజిక విషయాలపై చర్చలను పెడతారు రచయిత. వారి సంభాషణల ద్వారా పాఠకుడికి అందాల్సిన సందేశాన్ని అందిస్తారు. "సాక్షి వ్యాసాలు" పుస్తకంగా వచ్చాక, అనతికాలం లోనే పానుగంటి వారి పేరు ఆంధ్రదేశంలో మారుమ్రోగి పోయింది. ఆ వ్యాసాలు విశేష పాఠకాదరణ పొందాయి. సాక్షి వ్యాసాల రాసిన తర్వాత పిఠాపురం జమీందరు ప్రేరణతో ఇంకా అనేక రచనలు చేశారు పానుగంటి. సారంగ ధర చరిత్ర, వృద్ధ వివాహము, రాధాకృష్ణ, నర్మదా పురుకుత్సీయము, సరస్వతి, దుష్టప్రధాని, ఆనందనాథ, కల్యాణ రాఘవము, కంఠాభరణము, విజయ రాఘవము, కోకిల, విప్రనారాయణ చరిత్ర, బుద్ధ బోధసుధ, వీరమతి, పూర్ణిమ అందులో ప్రముఖమైనవి. ఆయన రాసిన నాటకాలే పానుగంటి వారి అభినవ కాళిదాసు బిరుదును పొందేలా చేశాయి. తన రచనల వలన తొలినాళ్లలో ఆయన విశేషంగా ధనమార్జించినా, అవసాన దశలో పేదరికానికి, ఋణబాధకు గురవడం గమనార్హం. సంస్థానం అందించే గౌరవ వేతనంపైనే ఆయన ఆధారపడాల్సి వచ్చింది. "నాకెవరును దానధర్మము చేయనక్కర లేదు. తగ్గింపు ధరలకు నూటయాభై సెట్ల పుస్తకాలు యాభై మంది కొని, నా మానుషమును కాపాడినను, నాకు సివిలు ఖైదు తప్పును" అని తన చివరిదశలో ఆ మహా రచయిత వాపోయాడంటేనే అతని పరిస్థితి అప్పుడు ఎలా ఉండేదో అర్థం చేసుకోవచ్చు. ఆ తర్వాత అనారోగ్యం కూడా అతన్ని బాగా కుంగదీసింది. తెలుగు పాఠకులపై చెరగని ముద్ర వేసిన సాక్షి వ్యాసాలను ఆ రోజుల్లో కుర్రకారుతో సహా ఎందరో ఎంతో ఆసక్తిగా చదివేవారు. ఆ రోజుల్లో అవి కలిగించిన సంచలనం అంతా యింతా కాదు. "జంఘాలశాస్త్రి" అనే పాత్ర ముఖతః పానుగంటి వారు సమకాలిక సాంఘిక దురాచారాల మీద, మూఢ విశ్వాసాల మీద పదునైన విమర్శలు చేసేవారు అని నండూరి రామమోహనరావు అభిప్రాయం వ్యక్తం చేశారు. మృదుమధుర నవార్ధభాసుర వచనరచనా విశారదులైన" మహాకవి ఆధునిక కాలమున ఎవరు అని ప్రశ్నించినచో నా ప్రత్యుత్తరము "పానుగంటి లక్ష్మీనరసింహారావు"గారని. .. నిబ్బరమైన పానుగంటి వచనమున కబ్బురపడని గద్యప్రేమికు లుండరని, నాటకములలో కన్యాశుల్కము ఎట్టిదో గద్య రచనములలో సాక్షి అటువంటిదని మధునాపంతుల సత్యనారాయణ శాస్త్రి పేర్కొన్నారు. ఆయన తెలుగు సాహితీ లోకాన్ని విడిచి తిరిగి రాని లోకాలకు పానుగంటి వారు వెళ్లినా, సాక్షి వ్యాసాలు మాత్రం చరిత్రలో చిరస్థాయిగా ఉండి పోయాయి. ఇప్పటికీ తెలుగు విద్యార్థుల పాఠ్యాంశాలలో ఈ వ్యాసాలను ప్రచురించడం ఆయనకు దక్కిన గొప్ప గౌరవమే. సుమారు ఇరవై సంవత్సరాలు ఆయన జీవితం సుఖంగా జరిగింది. ఆ రోజుల్లో దివాణం తరువాత వ్యయానికి వీరి గృహమే అనేవారు. ఆధునిక శ్రీనాధునిగా జీవించారు. ఉద్యోగాల వలన, రచనల వలన విశేషంగా డబ్బు గడించినా దానిని నిలువ చేయడంలో శ్రద్ధ కనపరచ లేదు. ఆధునిక శ్రీనాధుని వలెనే అనుభవించి నన్నాళ్ళూ బాగా అనుభవించి, తుది రోజులలో పేదరికానికి ఋణ బాధకు లోనయ్యారు. మహారాజా వారు బాగా పోషించినా, పంతులుగారికి తుదిదశలో వైషమ్యాలేర్పడి, తమదగ్గర ఏనాడో చేసిన ఋణం కొరకు వారికి ఇచ్చే నూట పదహారు రూపాయల గౌరవ వేతనంలో కొంతభాగం తగ్గించ డానికి ఉత్తర్వులు జారీ చేశారు. వృద్ధాప్యంలో ఆయన అటు ఇటు తిరిగి సంపాదించ లేకపోయారు. చేతికి అందివచ్చిన కుమారులు ఉన్నా వారిని ఉద్యోగాలకు పంపలేక పోయారు. పానుగంటి కవి శేఖరుని దుస్థితి గురించి ఆయన వ్రాసిన లేఖను ఆంధ్రపత్రికలో యర్రవల్లి లక్ష్మీనారాయణ ప్రచురించాడు ... "నాకెవరును దానధర్మము చేయనక్కర లేదు. తగ్గింపు ధరలకు నూటయాభై సెట్ల పుస్తకాలు యాభై మంది కొని, నా మానుషమును కాపాడినను, నాకు సివిలు ఖైదు తప్పును". 1933 నుండి శారీరకంగా, మానసికంగా ఆయన ఆరోగ్యం చెడి పోయింది. 1935 లో పిఠాపురంలో ఉత్సవాలు నిర్వహించి పురజనులు ఘనంగా సన్మానించారు. ఈ ఉత్సవానికి చిలకమర్తి లక్ష్మీనరసింహం అధ్యక్షత వహించారు. పరిస్థితులు మారి, తీవ్ర మనస్తాపంతో ఈయన అక్టోబరు 7న, 1940లో మరణించాడు.

# అనంత మహిమాన్వితం... కార్తీక మాసం



కార్తీకమాసం అన్ని మాసములలో, అత్యంత పవిత్రమైనదిగా భావించ బడుతున్నది. 'న కార్తీక సమో మాస' అని అత్రి మహాముని వచనము. కార్తీక మాసంతో సమానమైన మాసం లేదని అర్థం. కార్తీక మాసంలో చేయదగిన పుణ్య కార్యక్రమాలలో నదీ స్నానం, ఉపవాసం, పురాణ పఠనం, శ్రవణం, దీపారాధనం దీప దానం తులసిమాల ధారణం, సాలగ్రామ పూజ, దైవ పూజ, వన భోజనం మున్నగునవి. వీటిలో విశేష పుణ్య ఫలాలను ఇచ్చేది కార్తీక స్నానం. జ్యోతిష శాస్త్ర ప్రకారం ప్రతి మాస నిర్ణయము ఆ మాసంలో పౌర్ణిమ రోజున వచ్చే నక్షత్రం ఆధారంగా చేయ బడుతుంది. "చంద్రుడు పౌర్ణిమ రోజున కృత్తికా నక్షత్రములో సంచరించే మాసం కార్తీక మాసం". అంబా దులా నితంతీ చ, అభ్రయంతి తథైవ చ, వర్షయంతి చపూణికా చ, షడ్ఏతే కృత్తికా స్మృతా "....అంబా, దులా, నితంతీ, అభ్రయంతీ, వర్షయంతీ, చుపూణికా అనే పేర్లతో పిలవబడే షట్కృత్తికలు కార్తీక మాసమునకు అధిపతులుగా చెప్పబడ్డారు. కృత్తికా నక్షత్రము కృత్తికలకు అధిష్టానము, అగ్ని స్వరూపము. అశ్విన్యాది 27 నక్షత్రములు దేవతలకు ఇంద్రియములుగా చెప్పబడ్డాయి. 'నక్షత్రం దేవమిం ద్రియం అని శృతి. వాటిలో అతి ముఖ్యమైన తేజస్సును దేవతలకు అందించే నక్షత్రం కృత్తికా. అట్టి కృత్తికా నక్షత్రముతో కూడిన పౌర్ణిమాస్య కలిగిన ఈ మాసము కార్తీక మాసముగా, విశేష పుణ్య ఫలదముగా చెప్ప బడింది. చాంద్రమాన రీత్యా ఎనిమిదవ మాసమైన కార్తీకమునకు ఒక విశేష స్థానము కలదు. శరదృతువు ఉత్తర భాగములో వచ్చే కార్తీక మాసము నెల రోజులు పర్వదినాలు గానే భావిస్తారు.

ప్రత్యేకించి కార్తీక శుక్ల ఏకాదశి నుండి పౌర్ణమి వరకు పంచ పర్వాలుగా భావించ బడతాయి. కార్తీక శుద్ధ ఏకాదశి - ఉత్థాన ఏకాదశి ప్రత్యేకత ననుసరించి, ఆషాడ శుద్ధ ఏకాదశి మొదలు కార్తీక శుద్ధ ద్వాదశి వరకు గల నాలుగు మాసములు చాతుర్మాస్య వ్రతముగా చెప్పబడు చున్నవి. మహావిష్ణువు ఆషాడ శుద్ధ ఏకాదశి మొదలు కార్తీక శుద్ధ ఏకాదశి వరకు యోగనిద్రలో ఉండి తిరిగి కార్తీక శుద్ధ ఏకాదశి నాడు ఉత్థానము చెందును. కావున దీనిని ఉత్థాన ఏకాదశి అని కూడా పిలుస్తారు. పీఠాధిపతులు, యతీశ్వరులు, మునులు ఈ వ్రతమును ఎంతో భక్తి శ్రద్ధలతో, ఆహార నియమాలతో చేయడం జరుగు తున్నది. కార్తీక శుద్ధ ఏకాదశి లేదా "ఉత్తాన ఏకాదశీ" లేదా ప్రభోదనైకాదశి" అంటారు. ప్రబోధనైకాదశి నాడు విష్ణుమూర్తి క్షీరాబ్ది నుండి బయలు దేరి క్షీరాబ్ది ద్వాదశి, చిలుకు, లేదా మదన ద్వాదశి, యోగిని ద్వాదశి నాడు విష్ణువు...లక్ష్మి, బ్రహ్మ మున్నగు వారితో కలిసి బృందా వనంలో ప్రవేశిస్తాడు. దీనిని క్షీరసాగరాన్ని మధించిన, చిలికిన దినంగా వ్యవహరిస్తారు. అమదేర్ జ్యోతిషీ గ్రంథ ప్రకారం చాతుర్మాస్య వ్రత సమాపన దినం. విష్ణు మూర్తికి ప్రీతిపాత్రమైనది కార్తీక శుద్ధ త్రయోదశి. విష్ణువు శంకరుడిని పూజించిన దినం వైకుంఠ చతుర్దశి. ఇది జాగరణ వ్రతం, ప్రతిమావ్రతం, లింగ వ్రతం, ప్రబోధ వ్రతాలకు ఉద్దీపితమైనది. కార్తీక పౌర్ణమి శివునికి ప్రీతిపాత్రం. ముక్కంటి త్రిపురాసుడిని హతమార్చిన దినం. పార్వతి దేవి పాప పరిహారార్థం శివారాధన చేసిన దినం. బౌద్ధులకు చాతుర్మాస్య వ్రతారంభదినం.

ఇలా ఐదు దినాలను పంచ పర్వాలుగా ఆచరించడం సనాతన సాంప్రదాయాచారం. దేవాలయా లలో మూల విరాట్టుల అభిషేకాలు, ప్రత్యేక అర్చనలు, పూజలు చేస్తారు. భక్తులు ఆలయాల మధ్య గల ఉసిరిక వృక్షం చుట్టూ సాంప్రదాయ ప్రదక్షిణలు ఆచరించి, ఉసిరికలను దానం చేసుకుని కార్తీక దామోదరునికి ప్రత్యేక పూజలొన రిస్తారు. మంగళ స్నానాలాచరించి, దొప్పలలో వెలిగించిన కార్తీక దీపాలను వదిలి పెడతారు.

# జర్నలిస్టులపై వేధింపులు తగ్గవా..!

జర్నలిజం అంటే ఓ గొప్ప బాధ్యత. జర్నలిస్టు అంటే వాస్తవాలను వెలిసి తీసి ప్రజల ముందుంచే దూత. జర్నలిజం అంటే అక్రమాలకు చెక్ పెట్టే వేదిక. అలాంటి పవిత్రమైన జర్నలిజం వృత్తి ప్రమాదకరంగానే కాకుండా ప్రాణాంతకంగా కూడా మారుతున్నది. జర్నలిస్టులపై హత్యాయత్నాలు, ఆన్‌లైన్ వేధింపులు, బెదిరింపులు, హింస, క్రమంగా పెరుగుతున్నాయి. జర్నలిస్టులపై జరిగిన బహిరంగ నేరాలకు సహితం శిక్షలు పడడం లేదు లేదా విచారణలు ఏండ్ల తరబడి కొనసాగుతూనే ఉన్నాయి. ప్రపంచవ్యాప్తంగా 2006-24 మధ్య 1,700 జర్నలిస్టులు హత్య చేయబడ్డారు. వీరిలో 10 శాతం కేసులు కూడా శిక్షలు ఖరారు కాలేదు. నవంబర్ 2009లో ఫిలిప్పీన్స్‌కు చెందిన 'మాగ్విందనావో లేదా అంపటువాన్ ఊచకోత'లో 32 మంది జర్నలిస్టులు/మీడియా కార్యకర్తలు హత్య చేయబడడం ఓ భయంకర రక్త చరిత్ర. 02 నవంబర్ 2013లో ఇద్దరు ఫ్రెంచ్ జర్నలిస్టులు కూడా హత్య చేయబడ్డారు. ఇలాంటి ఘటనలు ప్రపంచవ్యాప్తంగా ప్రతి రోజు జరుగుతూనే ఉన్నాయి.

జర్నలిస్టులు భద్రంగా పని చేస్తున్నారా !

జర్నలిస్టులపై జరిగుతున్న ఇలాంటి పలు భయానక విషయాలన్నింటినీ అధ్యయనం చేసిన ఐరాస 2013లో భావ ప్రకటనా స్వేచ్ఛకు పట్టం కడుతూ 02 నవంబర్‌న ప్రతి ఏటా "జర్నలిస్టులకు వ్యతిరేకంగా నేరాలకు శిక్షార్హతలను అంతం చేసే అంతర్జాతీయ దినం (ఇంటర్నేషనల్ డే టు ఎండ్ ఇంప్యూనిటీ ఫర్ క్రైమ్స్ అగెనెస్ట్ జర్నలిస్ట్స్)" పాటించుట ఆనవాయితీగా మారింది. ఈ ఏడాది 2024 థీమ్‌గా "సంక్షోభాలు, అత్యవసర పరిస్థితుల్లో జర్నలిస్టుల భద్రత" అనే అంశాన్ని తీసుకొని అవగాహన కల్పిస్తున్నారు.

2వ అతి పెద్ద ప్రింట్/ఎలక్ట్రానిక్ మీడియాగా భారతం:

1780లో "బెంగాల్ గెజిట్" అనబడే తొలి పత్రికను కొల్‌కతాలో ప్రారంభించారు. భారత్‌లో 500లకు పైగా శాటలైట్ చానెల్స్, 70,000లకు పైగా వార్తా పత్రికలు, 3 కోట్లకు పైగా కాపీల సర్కులేషన్లతో రెండవ అతి పెద్ద (చైనా తర్వాత) న్యూస్ పేపర్ మార్కెట్‌తో అనునిత్యం సమాచారాన్ని వితరణ చేసేతున్నారు. 2014 నుంచి నేటి వరకు భారత్‌లో 28 మంది వృత్తి నిబద్ధత కలిగిన జర్నలిస్టుల హత్యలు నమోదు అయ్యాయి. పర్యావరణ/మైనింగ్/ఇసుక మాఫియా/అన్వేషణాత్మక కథనాలకు సంబంధ జర్నలిస్టులు అధికంగా అక్రమార్కుల చేతుల్లో పట్ట పగలే హత్యలకు గురి అవుతున్నారు.

జర్నలిస్టు పెన్నును నొక్కి పడితే అక్రమార్కుల ఆటలకు అంతు ఉండదు. ప్రపంచంలో ఏ మూల ఏ రహస్యం జరిగిన క్షణాల్లో జర్నలిస్టులు పసిగట్టి బహిర్గత పరచడం చూస్తున్నాం. ఇన్వెస్టిగేటివ్ జర్నలిస్టులు అత్యంత సాహసంతో వాస్తవాలను కళ్ల ముందుంచడానికి ఎంతో శ్రమ పడతారు. దుర్మార్గుల మోసాలను పసిగట్టిన జర్నలిస్టులను హత్య చేయడానికి కూడా మాఫియా వెనకాడడం లేదు. 4వ ఎస్టేట్‌గా భావించబడే జర్నలిజం నేడు పలు సవాళ్లను ఎదుర్కొంటూ కొనసాగుతున్నది. నీతి నిజాయితీ, నైతికత కలిగిన సమాజ నిర్మాణానికి జర్నలిస్టులు ప్రధాన భూమికను నిర్వహిస్తున్నారు. ఇలాంటి విలేకరుల వృత్తి నిబద్ధతకు సలాం చేసన్తూ, వారిని ప్రోత్సహిద్దాం, సముచితంగా గౌరవిద్దాం.



డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

తెలంగాణ సేన

సోమవారం,06, జనవరి, 2025

# అనాథలు, నిరాశ్రేయులకు దుస్తులు , ఔషధాలు పంపిణి



సికింద్రాబాద్, తెలంగాణ సేన న్యూస్ :

స్కై ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ మహా నగరంలో రోడ్ల పక్కన ఫుట్పాత్లె జీవనాధారంగా జీవనం సాగిస్తున్న అనాథలు, అభాగ్యులు, నిరుపేదలకు దుస్తులు, బిస్కెట్ ప్యాకెట్స్ పంపిణి చేసి వివిధ రుగ్మతలతో బాధపడుతున్న వారిని గుర్తించి ఔషధాలను అందించి, ప్రమాదాల బారిన పడినవారికి ప్రధమ చికిత్సను అందించాము. ఈ కార్యక్రమములో ప్రెసిడెంట్ డాక్టర్. వై. సంజీవ కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఓ.పావని సేవాసభ్యులు పాల్గొన్నారు.

# మైలారం గుట్ట మైనింగ్ పనులు నిలిపివేయాలి

-రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు



హైదరాబాద్/ బాగ్ లింగంపల్లి, తెలంగాణ సేన న్యూస్:

మైలారం గుట్ట పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో గుట్ట పై జరుగుతున్న మైనింగ్ పనులను నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం కు సైంటిస్ట్ బాబురావు, ప్రొఫెసర్ హరగోపాల్, పి ఓ డబ్ల్యూ సంధ్య, సీ ఎల్ సీ అధ్యక్ష, కార్యదర్శులు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, నారాయణ, వేణుగోపాల్ లతో పాటు పలువురు పాల్గొని ప్రశంగించారు. మైలారం గుట్టకు చారిత్రక ప్రాధాన్యత ఉందని, పేద ప్రజల జీవన ఆధారమైన మైలారం గుట్టలను విధ్వంసం చేయడం సరికాదు అని పేర్కొన్నారు. గుట్ట పై ఇచ్చిన అనుమతులు వెంటనే రద్దు చేయాలని,గుట్ట పై జరుగుతున్న మైనింగ్ పనులు నిలిపివేయాలని వక్తలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కడమంచి రాంబాబు, చంద్రమౌళి, శ్రీహరి, జాన్, జక్కుల వెంకటయ్య, పరుశురాజ్, శ్రీదేవి, మైలారం గ్రామస్తులు పాల్గొన్నారు.

# సమగ్ర శిక్షా ఉద్యోగుల సమ్మెకి సంఘీభావం తెలియజేసిన డాక్టర్ రవీందర్



మహబూబాద్ టౌన్ తెలంగాణ సేన జనవరి 5

మహుబాబాద్ జిల్లా కేంద్రంలో గత 27 రోజులుగా సమ్మె చేస్తున్న సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగుల సమ్మెకి సంఘీభావం తెలియజేసిన డాక్టర్ రవీందర్ మాట్లాడుతూ గత ప్రభుత్వాలు మాట ఇచ్చి తప్పడం వలన విద్యాశాఖలో పనిచేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులకి అన్యాయం జరిగింది గత సంవత్సరం సమ్మె చేస్తున్న కాలంలో అప్పటి పిసిసి అధ్యక్షులు నేటి ముఖ్యమంత్రి గౌరవనీయులు రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటని నిలబెట్టుకుంటారని ఆశిస్తున్నాను విద్యాశాఖ అనేది చాలా గొప్పది గత 18 సంవత్సరాలుగా వారి జీవితాన్ని అంత విద్యాశాఖలో వెట్టిచాకిరి చేస్తూ అతి తక్కువ వేతనంతో పనిచేస్తూ వారి జీవితాన్ని మొత్తం సమగ్ర శిక్ష కె అంకితం చేశారు అలాంటివారికి వారి కుటుంబాల్లో వెలుగు నింపాలని మీరు ఇచ్చిన మాటని నిలబెట్టుకుంటే సమగ్ర శిక్ష ఉద్యోగులంతా గుండెల్లో పెట్టుకొని జీవితాంతం మిమ్మల్ని ఒక దేవుడిలాగా పూజిస్తారని ఆశిస్తున్నాను ఈ రాష్ట్రానికి మంచి చేస్తున్న మీరు సమగ్ర శిక్ష ఉద్యోగులను కూడా పట్టించుకోని న్యాయం చేయండి ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల జిల్లా అధ్యక్షులు మహంకాళి వీరన్న కేజీబీవీ ప్రత్యేక అధికారులు సరస్వతి నీలిమ స్రవంతి వివిధ విభాగాల ఉద్యోగులు భాస్కరరావు గణేష్ నారాయణ నవీన్ రాజశ్రీ రవి రమేష్ విజయలక్ష్మి బిక్షపతి తదితరులు పాల్గొన్నారు

# సామాన్యుల గొంతుకగా డిజిటల్ మీడియా

-రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు



హైదరాబాద్/ బాగ్ లింగం పల్లి,తెలంగాణ సేన న్యూస్:

డిజిటల్ మీడియా జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ప్రజా ప్రభుత్వం - ప్రజాస్వామ్యం - డిజిటల్ మీడియా పాత్ర అంశం పై రౌండ్ టేబుల్ సమావేశంను సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో నిర్వహిచడం జరిగింది. ఈ సమావేశం కు సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి, కేంద్ర సమాచార శాఖ మాజీ కమిషనర్ మాఢభూషి శ్రీధర్, ఓయూ ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్, తెలంగాణ సోషల్ మీడియా ఫోరమ్ కన్వీనర్ దేశాయి కరుణాకర్ రెడ్డి, డిజిటల్ మీడియా జర్నలిస్ట్ యూనియన్ జాతీయ గౌరవ అధ్యక్షులు ఏనుగు మల్లారెడ్డి, అసిస్టెంట్ ప్రొఫెసర్ జానకి రెడ్డి తో పాటు పలువురు జర్నలిస్టులు, ప్రజా విద్యార్థి సంఘాల ప్రతినిధులు పాల్గొని మాట్లాడారు.. ఈరోజు డిజిటల్ మీడియా సమాజాన్ని ప్రభావితం చేస్తుందని అన్నారు. డిజిటల్ మీడియా అణగారిణ ప్రజల గొంతుకగా పనిచేయాలని పిలుపునిచ్చారు. డిజిటల్ మీడియా కు చట్టబద్ధత కల్పించి డిజిటల్ జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వంను కోరారు. డిజిటల్ మీడియా జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి కే రాజేంద్ర ప్రసాద్, బొడ్డు అశోక్ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది.

# రేణుకా ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్న రేఖా గౌడ్



మెదక్ జిల్లా చేగుంట మండలం లోని కర్నల్ పల్లి రేణుకా ఎల్లమ్మ దేవాలయంలో ఆదివారం రేణుకా ఎల్లమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ రాష్ట్ర మహిళ వర్కింగ్ ప్రెసిడెంట్ బాలగోని రేఖ గౌడ్ ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రేణుకా ఎల్లమ్మ తల్లి కరుణాకటాక్షాలతో అందరూ బాగుండాలని అమ్మవారికి బోనం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు,ఈ నూతన సంవత్సరం అందరి జీవితాలలో వెలుగులు నింపాలని అందరూ కోరుకున్నది నెరవేరాలని రేణుకా ఎల్లమ్మతల్లిని వేడుకోవడం జరిగిందని అన్నారు

# గొంతు సమస్యతో బాధపడుతున్న వ్యక్తి కి ఆర్థిక సహాయం



మందమర్రి పట్టణంలోని గాంధీనగర్ కు చెందిన లాల్ మహమ్మద్ అనే వ్యక్తి కొంత కాలంగా గొంతు సమస్యతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకున్న స్థానికులు ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ ని సంప్రదించగా వెంటనే సొసైటీ సభ్యులు అంతా కలిసి ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం చేయడం జరిగింది. అలాగే ఆ కుటుంబానికి ఇంకా ఏమైనా సమస్య వస్తే తోడుంటామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మీ చుట్టుపక్కల ఎలాంటి సమస్యలు ఉన్న ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ దృష్టికి తీసుకువస్తే వారికి ఏదో రూపంగా సాయం అందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాప అధ్యక్షుడు షేక్ అజీమొద్దిన్, ఉధ్యక్షుడు సుద్దాల ప్రభు దేవ్, మందమర్రి పట్టణ అధ్యక్షుడు నాది పాట రాజ్, కార్యదర్శి గండ్ల సంజీవ్ పటేల్, కుమార్, రాజు, ఉదారి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పాఖాల చెరువు రబీ ఆయకట్టుకు సాగు నీరును విడుదల చేసిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



నర్సంపేట డివిజన్ తెలంగాణ సేన

- పాఖాల ఆయకట్టు రైతులకు రబీ సాగుకు పూర్తి ఆయకట్టు వరకు నీరు అందిస్తాం ి లినర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి
- కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతుల పక్షపాతి
- పాకాల చెరువు కింద రబీ పంటకు చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందిస్తామని నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి అన్నారు.
- (యాసంగి) రబీ పంటకు నీరు అందించేందుకు పాకాల చెరువు తూములకు నీటిని విడుదల చేసే కార్యక్రమంలో నర్సంపేట లిఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పాల్గొని కట్టపై ఉన్న కట్ట మైసమ్మ తల్లికి పూజలు నిర్వహించి అనంతరం తూముల వద్ద గంగమ్మ తల్లికి పూజలు చేసి నీటిని విడుదల చేయడం జరిగింది ఈ సందర్భంగా లిఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ ఈ రబీ సీజన్ కి చివరి ఆయకట్టు వరకు నీళ్ళు అందిస్తామని అన్నారు ఏదైతే దేవాదుల పైప్ లైన్ ద్వారా దాదాపు 90 రోజులు పాటు మోటార్ల ద్వారా నీటిని పోయించలనే సంకల్పంతో 10 రోజుల నుండి మోటార్ల ద్వారా నీటిని పంపిస్తున్నమని అన్నారు...దాదాపు 220 కోట్లతో పాఖాల చెరువు కాలువల శాశ్వత నిర్మాణ మరమ్మత్తులకు ప్రతిపాదనలు పంపించండం ప్రభుత్వం వద్ద మంజూరు దశలు ఉన్నాయని వచ్చే సిజన్ వరకు పనులకు ప్రరంభించుకోవడం జరుగుతుంది అని వేలాది మంది రైతుల.చిరకాల కోరిక తీర్చడం నా ధ్యేయం అని ఎమ్మెల్యే పేర్కొన్నారు ..
- ఈ సందర్భంగా రైతులకు ఎమ్మెల్యే వర్షాకాలం మొదలు వచ్చే తుపాను ప్రభావం వలన ఇబ్బంది కలగకుండా తక్కువ రోజుల పంటగల విత్తనాల్ని వారి పంటలను సాగు చేయాలని విజ్ఞప్తి చేశారు...
- ఈ కార్యక్రమంలో మండల అధికారులు ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు

# రైతుల అభివృద్ధికి కృషి చేయాలి

-కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు సమూచిత స్థానం కల్పిస్తాం

-చెక్ పోస్ట్ లలో వాహనాల అనుమతి రద్దు సరికాదు



నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం రైతులకు మేలు చేసే విధంగా పనిచేయాలని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. ఆదివారం జన్నారం మండలంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. పార్టీలో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం కల్పిస్తామని అన్నారు. అన్ని వర్గాలకు మేలు చేకూరేలా పాలకవర్గాన్ని నియమించడం జరిగిందని తెలిపారు. నూతనంగా ఎన్నికైన వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం రైతన్నలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారి అభివృద్ధికి కృషి చేయాలన్నారు. పార్టీలో ఉన్న ప్రతి కార్యకర్త జనం మెచ్చే నాయకుడిగా ఎదగాలని అన్నారు. క్షేత్ర స్థాయిలో ఉండి ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. అమ్ముడుపోయే తత్వం తనది కాదని, ప్రజాసేవె తన లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో అందరికీ సమన్యాయం చేస్తామన్నారు. కవ్వాల్ టైగర్ జోన్లో, రాత్రి వేళలో అటవి ప్రాంతంలో వాహనాల అనుమతి రద్దు చేస్తూ ఫారెస్ట్ అధికారులు తీసుకున్న నిర్ణయంపై ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ. ఫారెస్ట్ అధికారులు వాహనాల రాకపోకలపై అనుమతి రద్దు చేయడం సరికాదని పేర్కొన్నారు. తాను రాష్ట్ర వైల్డ్ లైఫ్ బోర్డు మెంబర్ అని, తనకు ఎలాంటి సమాచారం లేకుండా ఫారెస్ట్ అధికారులు వాహనాల అనుమతులు రద్దెలా చేస్తారో చెప్పాలన్నారు. ఎన్నడూ లేని విధంగా ఈ ఆంక్షలను విధించడం సరికాదని, దీని మూలంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడతారన్నారు. చిన్న వాహనాల అనుమతిపై సీఎం రేవంత్ రెడ్డి, అటవీ శాఖ మంత్రి కొండ సురేఖ దృష్టికి తీసుకెళ్ళి సమస్య పరిష్కారమయ్యేలా మాట్లాడతానన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువ నాయకులు, ప్రజలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# మేరిల్యాండ్ స్టేట్ యూనివర్సిటీ డాక్టరేట్ బిజినెస్ మేనేజ్మెంట్ సోషల్ వర్కర్ లో స్వర్ణ పథకం అందుకున్న ఏనుగు శ్రీకాంత్ రెడ్డి




ఖానాపూర్ నియోజకవర్గం లోని, జన్నారం మండలానికి చెందిన ఏనుగు శ్రీకాంత్ రెడ్డి, ఎంజెఎఫ్, లయన్స్ క్లబ్ ఆఫ్ జన్నారం పూర్వాధ్యక్షులు, ప్రస్తుత రిజియన్ చైర్‌పర్సన్, స్లేట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్, మేరిల్యాండ్ స్టేట్ యూనివర్సిటీ, యుఎస్ఎ ద్వారా డాక్టరేట్ పి హెచ్ డి బిజినెస్ మేనేజ్‌మెంట్, సోషల్ వర్క్ లో ఏనుగు శ్రీకాంత్ రెడ్డి స్వర్ణ పతకంతో అందుకున్నారు. స్లేట్ గ్రూప్ ఆఫ్ స్కూల్ చైర్మన్ జన్నారం మండలం మంచిర్యాల జిల్లా కు, చెందిన శ్రీకాంత్ రెడ్డి నేర్పిన విద్య, సామాజిక సేవ, యువత అభివృద్ధి కోసం చేసిన విశేష కృషికి గుర్తింపు. ఆయన పిల్లలు, యువతకు విలువలు నేర్పడం, మంచినడవడిని అలవాటు చేయడం ద్వారా సమాజం మీద తనదైన ముద్ర వేశారు. సాధన సంస్కారం పేరిట ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, నిర్వహణాధికారులకు తెలంగాణ వ్యాప్తంగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి సమాజాన్ని మెరుగుపరచడంలో కీలకపాత్ర పోషించారు. ఈ గౌరవ డాక్టరేట్ 2025 జనవరి 5న ఇండియా హాబిటాట్ సెంటర్, లోధి రోడ్, న్యూ ఢిల్లీలో జరిగిన కాన్వొకేషన్‌లో చీఫ్ గెస్ట్ జస్టిస్ జేడు ఖాన్, ఫార్మర్ జడ్జ్, అలహాబాద్ చేతుల మీద అందుకున్నారు. ఈ సందర్భంగా లయన్ శ్రీకాంత్ రెడ్డి ఆనందం వ్యక్తం చేస్తూ, ఈ గౌరవం సమాజానికి మరింత సేవ చేయడానికి, యువతలో విలువలు పెంచేందుకు, మెరుగైన భవిష్యత్తు నిర్మించేందుకు ప్రేరేపిస్తోందన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ జన్నారం, మంచిర్యాల జిల్లాలోని ప్రజలు డాక్టరేట్ పొందినందుకు గర్వంగా భావిస్తూ అభినందనలు తెలుపుతున్నారు.

# చిట్యాల ఆదర్శ పాఠశాలలో అడ్మిషన్లకు దరఖాస్తులు

చిట్యాల మండల కేంద్రంలో ఉన్న ఆదర్శ పాఠశాల/ కళాశాలలో ఆరో తరగతి నుండి పదవ తరగతి వరకు అడ్మిషన్ల కోసం దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ మేకల రమేష్ ఒక ప్రకటనలో తెలియజేశారు. 6వ తరగతిలో వందకు వంద సీట్లు 7వ తరగతి నుండి 10వ తరగతి వరకు,ఖాళీగా ఉన్న సీట్ల కోసం దరఖాస్తు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని మండలం లో ఉన్నటువంటి గ్రామాల విద్యార్థిని విద్యార్థులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని విశాలమైన గదులు ప్రశాంత వాతావరణము కంప్యూటర్ డిజిటల్ క్లాసులు ల్యాబ్ సౌకర్యం అటల్ టింకర్ ల్యాబ్లు విశాలమైన క్రీడ మైదానము పిల్లలను నైతిక విలువలు పెంపొందించేందుకు అనేక రకములైన ఆటల పోటీలు, క్విజ్ కాంపిటీషన్ ప్రోగ్రామ్స్ నిర్వహించబడతాయని పేర్కొన్నారు. నాణ్యమైన విద్య బోధన ఆంగ్ల మాధ్యమంలో అపార అనుభవం కలిగిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఉన్నారని ఈ అవకాశాన్ని మండలంలోని అన్ని గ్రామాల విద్యార్థిని విద్యార్థులు ఉపయోగించుకోవాలని కోరారు. 9,10 విద్యార్థినులకు ప్రత్యేకంగా హాస్టల్ సౌకర్యం కలదని అన్నారు. దరఖాస్తులు ఈనెల 6 తేదీ నుండి ఫిబ్రవరి 28వ తేదీ వరకు ఆన్లైన్లో స్వీకరిస్తారు. బీసీ ఎస్సీ ఎస్టీ ఈడబ్ల్యూఎస్ విద్యార్థిని విద్యార్థులకు 125 రూపాయల ఫీజు ఓసి విద్యార్థులకు 200 ఫీజు ఉంటుందని అన్నారు. వివరాలకు **telanganams. cgg. gov. in** సంప్రదించాలని కోరారు.

## మల్లన్న ఆలయంలో భక్తుల పూజలు



కొరమీసల కొయ్యగుట్ట మల్లికార్జున ఆలయంలో ఆదివారం పూజారి మల్లన్న ఆధ్వర్యంలో మల్లన్న స్వామికి ఉదయం నుంచి ప్రత్యేక పూజలు మహిళ భక్తులు మహిళ భక్తులు మంగళహారతులు బోనాలు ఓడిబియ్యం సమర్పించారు. భక్తులు,ఒగ్గు పూజారులు గంగిరేగు చెట్టు కింద పటం వేసి బోనం వండి స్వామివారికి నైవేద్యం సమర్పించి మొక్కలు తీర్చుకున్నారు. వివిధ ప్రాంతాల భక్తులు ఆపదల నుంచి గట్టించి గట్టెక్కించి కోరికలు తీర్చాలని మల్లన్న స్వామి ని భక్తులు వేడుకున్నారు. అనంతరం ఆలయ సభ్యులు అన్నదాన వితరణ చేశారు కార్యక్రమంలో మల్లికార్జున, తదితరులు ఉన్నారు

## మాదిగ మేధావుల ఫోరం జనగామ జిల్లా అధ్యక్షుడిగా యాసారపు కరుణాకర్



% హైదరాబాదులో నీ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన మాదిగ మేధావుల ఫోరం రాష్ట్ర సదస్సులో జనగామ జిల్లా అధ్యక్షుడిగా కరుణాకర్ ను రాష్ట్ర అధ్యక్షులు ఆరేపల్లి రాజేందర్ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన కరుణాకర్ తనమీద నమ్మకంతో అప్పగించిన బాధ్యతను జాతి ప్రజల అభ్యున్నతి కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తాను అని,జనగామ జిల్లా లో నీ మేధావులను కలుపుకు పోయి పని చేస్తాను అని అన్నారు.ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షుడికి,గాదేపాక అనిల్ కుమార్ కి మరియు డాక్టర్ రాజమౌళి కి ధన్యవాదాలు తెలియజేశారు

## రాఘవేంద్ర గ్రూప్స్ మెడిలైఫ్ హాస్పిటల్ వారిచే నిర్వహించబడిన ఉచిత వైద్య శిబిరం విజయవంతం

**ఖానాపూర్ నియోజకవర్గం, జనవరి 05, (తెలంగాణ గళం) జన్నారం:-**



రాఘవేంద్ర ట్రస్ట్ హాస్పిటల్ వారిచే నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతం అయిందని రాఘవేంద్ర ట్రస్ట్ చైర్మన్ జన్నారం మాజీ జెడ్పిటిసి ఎర్ర చంద్రశేఖర్ అన్నారు. ఆదివారం జన్నారం మండల కేంద్రంలోని రాఘవేంద్ర కరిమెల జూనియర్ కళాశాల ఆవరణలో నిర్వహించిన ఉచిత మేఘ వైద్య శిబిరానికి మండలంలోని వేలమంది విచ్చేసి వైద్యులచే చికిత్స జరుపుకొని మందులు తీసుకున్నారని తెలిపారు. మండలంలోని గ్రామాలలో ప్రజలు రావడానికి ఉచితంగా బస్సు సౌకర్యం కల్పించడం ద్వారా పేద, బడుగు బలహీన వర్గాలకు చెందిన ప్రజలు, వృద్ధులు, మహిళలు, యువతి, యువకులు అధిక సంఖ్యలో తరలివచ్చి వైద్య శిబిరాన్ని విచ్చేసి చికిత్సలు నిర్వహించుకొని మందులు తీసుకున్నారు. పట్టణ ప్రజలకు రాఘవేంద్ర ట్రస్ట్ అధినేత రాఘవేంద్ర పాఠశాల, రాఘవేంద్ర కరిమల జూనియర్ కళాశాల, చైర్మన్ జన్నారం మాజీ జడ్పిటిసి అందరికీ అందుబాటులో ఉంటూ సహాయ సహకారాలు అందజేయటంలో ముందుంటున్నారు, మునుముందు మరిన్ని సౌకర్యాలు ప్రజల అవసరాలకై కల్పించాలని పట్టణ ప్రజలు రాఘవేంద్ర ట్రస్ట్ అధినేతను కోరుకుంటున్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్, ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. రాఘవేంద్ర ట్రస్ట్ చైర్మన్ జన్నారం మాజీ జెడ్పిటిసి ఎర్ర చంద్ర శేఖర్, అదిలాబాద్ ఎంపీ గేడం నగేష్ ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు రితీష్ రాథోడ్, బీజేపీ జన్నారం మండల అధ్యక్షులు గుండవరపు మధుసూదన్ రావు, బీజేపీ ఎస్టీ మోర్చ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు అజ్మీరా బద్రి నాయక్, కిసాన్ మోర్చ జన్నారం మండల అధ్యక్షులు బెడద గోపాల్, బీజేవైఎం జిల్లా కార్యదర్శి సంధ్య వేణిపవన్ యాదవ్, ప్రజలు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కేటీర్ కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన వనపర్తి మాజీ మంత్రి వర్యులు, మాజీ పార్లమెంటు సభ్యులు



తెలంగాణ భవన్ లో బీ ఆర్ యస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి వర్యులు గౌ" కల్వకుంట్ల తారకరామారావు కేటీర్ కి నూతన సంవత్సర 2025 శుభాకాంక్షలు తెలియ జేసిన లిమాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి , మాజీ పార్లమెంటు సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి ,మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి

## ఎస్టిపిపి కార్మికులను వేధిస్తే ఊరుకునేది లేదు

**-హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రియాజ్ అహ్మద్**



మంచిర్యాల జిల్లా జైపూర్ లోని సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ లోని కాంట్రాక్టు కంపెనీ పవర్ మెక్ సంస్థ ఇన్చార్జి అఖిల్ అదే కంపెనీలో పని చేసే 40 మంది కార్మికులకు పనిలోకి వద్దంటూ లెటర్లు జారి చేశారు.దీనిపై హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రియాజ్ అహ్మద్ మాట్లాడుతూ కార్మికులు తమ సమస్యలపై మీటింగ్ ఏర్పాటు చేస్తే పవర్ మెక్ సంస్థ కార్మికులకు లెటర్ లు ఇచ్చి పనిలో నుండి తీసేయడం ఏంటని ప్రశ్నించారు.ఇలాగే కార్మికులను వేధిస్తూ వుంటే తాము చూస్తూ ఊరుకోమని ,కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని,సింగరేణి యాజమాన్యం తమ కాంట్రాక్టర్ లను అదుపులో పెట్టాలని ఎస్టిపిపి ఈడి రాజశేఖర్ రావు కు విజ్ఞప్తి చేశారు. ఎస్టిపిపి లో భూములు కోల్పోయిన వారిని,ప్రభావిత ప్రాంతాల వారిని ప్రస్తుతం ఉద్యోగాలు లేవు అంటూనే ఇతర ప్రాంతాల వారిని ,ఇతర రాష్ట్రాల వారిని ఉద్యోగాల్లో పవర్ మెక్ సంస్థ నియమించుకుంటుందని,మరి వారికి ఎలా ఇక్కడ ఉద్యోగాలు ఉన్నాయి అని ప్రశ్నించారు.ఇకనైనా ఎస్టిపిపి,పవర్ మెక్ యాజమాన్యం కార్మికులపై వేధింపులు ఆపేసి కార్మికుల సమస్యల పై చర్చ జరిపి సమస్యల్ని వెంటనే పరిష్కరించాలని లేకపోతే సమ్మె కు దిగుతామని తెలియజేశారు.భూ నిర్వాసితులకు,ప్రభావిత ప్రాంతాల నిరుద్యోగుల్ని ఉద్యోగాల్లో చేర్చుకోవాలని లేకుంటే ఉద్యమం తప్పదని హెచ్చరించారు.

## పాకల చెరువు రబీ ఆయకట్టుకు సాగునీరును విడుదల చేసిన నర్సంపేట శాసనసభ్యుడు దొంతి మాధవరెడ్డి





పాకాల చెరువు కింద రవి పంటకు చివర ఆయకట్టు వరకు తాగునీరు అందిస్తామని దొంతి మాధవరెడ్డి అన్నారు. రబీ పంటకు నీరు అందించేందుకు పాకాల తూము లకు నీటిని విడుదల చేసి పాకాల కట్టపై ఉన్న కట్ట మైసమ్మ తల్లికి పూజలు నిర్వహించి అనంతరం పూముల వద్ద గంగమ్మ తల్లికి పూజలు చేసి నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రవి సీజన్ కి చివరి ఆయకట్టు వరకు నీళ్లు అందిస్తామని, ఏదైతే దేవాదుల పైప్ లైన్ ద్వారా దాదాపు 90 రోజులపాటు మోటార్ల ద్వారా నీటిని పోయించాలని సంకల్పంతో పది రోజుల నుండి మోటార్ల ద్వారా నీటిని పంపిస్తామని అన్నారు. 220 కోట్లతో పాకాల చెరువు కాలువల శాశ్వత నిర్మాణం మరమ్మతులకు ప్రతిపాదనలు పంపించి ప్రభుత్వం వద్ద మంజూరు దశలు ఉన్నాయని వచ్చే సీజన్ వరకు పనులను ప్రారంభిస్తామన్నారు. చిరకాల కోరిక తీర్చడం నా దేయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సిసిసి జనగామ ఛానల్ లో విడుదలైన మీదే బాధ్యత లఘుచిత్రం




% సిసిసి జనగామ బ్యానర్పై యూట్యూబ్ ఛానెల్ లో కుటుంబ నేపథ్యంతో నిర్మించిన "మీదే భాద్యత"లఘుచిత్రం ఆదివారం విడుదల చేశారు.ఆస్తిపాస్తుల కన్న ఆప్యాయత, అనుబంధాలు ముఖ్యమంటూ మధ్యతరగతి కుటుంబ నేపథ్యంతో ఈ లఘుచిత్రం నిర్మించారు. కథ,స్క్రీన్ ప్లే, సంభాషణలు లగిశెట్టి ప్రభాకర్ సమకూర్చారు.అసిస్టెంట్ కెమెరా మెన్ శివరాత్రి అజయ్, ఎడిటింగ్,డిఒపి శ్రీకాంత్ నాయక్, అసిస్టెంట్ డైరెక్టర్ అనంతోజు శశిధర్, నిర్మాణకులు,దర్శకత్వం జి.కృష్ణ వహించారు. లగిశెట్టి ప్రభాకర్, అయిలా సోమనర్సింహచారి, దిగోజు సాంబయ్య చారి,మునిగాల రజిత,దిగోజు శ్రీలత, కడారి స్వాతి, అతిథి నటులు సినీయర్ జర్నలిస్టు లయన్ కన్న పరశు రాములు, మాదంశెట్టి శివకుమార్,అనంతోజు శశిధర్,దిగోజు నర్సింహచారి,బత్తోజు సిద్దిరాములు, మద్దోజు గంగభవాని నటించారు. ఈ సందర్భంగా కార్యనిర్వాహకులు జి. కృష్ణ మాట్లాడుతూ ఛానెల్ గతంలో అప్లోడ్ చేసిన లఘుచిత్రాలను ఆదరించాలన్నారు. అలాగే ఛానెల్ ను సబ్స్క్రైబ్ చేసుకుని కామెంట్, లైక్,షేర్ చేయాలని జి.కృష్ణ విజ్ఞప్తి చేశారు.

## క్యాలెండర్ ఆవిష్కరించిన దేవరకద్ర ఎస్సై బి నాగన్న

**-జి కే ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కోన రాజశేఖర్.**



దేవరకద్ర మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ ఆవరణలో జీకేఆర్ ఫౌండేషన్ చైర్మన్ కోన రాజశేఖర్, స్థానిక కాంగ్రెస్ నాయకుల తో కలిసి దేవరకద్ర ఎస్ఐ బి.నాగన్న హెచ్ఎంటీవీ క్యాలెండర్ ఆదివారం రోజు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన చైర్మన్ బిసు నరసింహారెడ్డి, రాంపండు, నర్వ శీను, బీరప్ప, కిరణ్, శ్రీనివాస సాగర్, రామస్వామి, రామంజ నేయులు తదితరులు పాల్గొన్నారు.

## కెపిగూడెంలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే పూర్తి



నడిగూడెం మండలంలోని కోడిపుంజులగూడెం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల వివరాల యాప్ సర్వే పూర్తయిందని పంచాయతీ కార్యదర్శి పృద్వి తెలిపారు.ప్రజా పాలనలో గ్రామానికి చెందిన 414 మంది ఇందిరమ్మ ఇళ్ల కొరకు దరఖాస్తు చేసుకోగా 407 మంది ఇందిరమ్మ ఇళ్ల యాప్ వివరాలు నమోదు పూర్తి చేసామన్నారు.7 గురి వేరే గ్రామానికి చెందిన వారి వివరాలు మా గ్రామంలో అప్లోడ్ అయ్యాయి అని వాటి వివరాలను పై అధికారులకు తెలిపామన్నారు.కోడిపుంజులగూడెం గ్రామానికి సంబంధించి సర్వే పూర్తయిందన్నారు.

## జన్నారం ఏఎంసి చైర్మన్, వైస్ చైర్మన్ కార్యవర్గ సభ్యులు సన్మానం

జన్నారం నూతనంగా జన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మి నారాయణ వైస్ ఛైర్మన్ పసిఉల్లా కార్యవర్గ సభ్యులు జన్నారం ఏం సి మార్కెట్ కమిటీ ఆవరణలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ హాజరయ్యారు. ఆదివారం రాష్ట్ర ప్రభుత్వం నియమించిన సందర్భంగా జన్నారం ఏఎంసీ మార్కెట్ కమిటీ సభ్యులతో ఎమ్మెల్యే ప్రమాణ స్వీకారం చేయించి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి, జన్నారం ఏఎంసి డైరెక్టర్లకు అమూల్యమైన సందేశం అందించారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ కాంగ్రెష్ నాయకులు డా, దాసండ్ల ప్రభాకర్, ప్రభాత సమాచారం న్యూస్ దినపత్రిక ఎడిటర్ సయ్యద్ కరీం, అనసార్ ఆల్లీ అర్కిల్ల అశోక్, జన్నారం నాయకులు, రాజశేఖర్ పార్టీ మండల అధ్యక్షుడు ముజాఫర్ ఆల్లీ, ప్రధాన కార్యదర్శి మేకల మాణిక్యం, మండల నాయకులు గుర్రం రాజారాం రెడ్డి, ఇస్సాక్, కార్యకర్తలు, ప్రజలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కవితను కలిసిన రాష్ట్ర టి ఎం హెచ్ డి నాయకులు



హైదరాబాదులో తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండుకూరి రాజు జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితక్కను కలిశారు.ఆదివారం రాష్ట్ర టీఎం హెచ్డి నాయకుల ఆధ్వర్యంలో కవితను మర్యాదపూర్వకంగా కలిసి బూకే అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టి ఎం హెచ్ డి నాయకులు వ్యవస్థాపకులు మరుమంగుల మల్లేష్, రాష్ట్ర అధ్యక్షులు మొండి కత్తి లింగన్న, అధ్యక్షులు కందుల సాయినాథ్, తదితరులు పాల్గొన్నారు.

## టి పి ఏ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ



తెలంగాణ సైకాలజిస్ట్ అసోసియేషన్ (టీపీఏ) ఆధ్వర్యంలో 2025 క్యాలెండర్, డైరీని రాష్ట్ర అధ్యక్షులు మోత్కూరి రామచంద్రరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు మురళీధర్ రావు ఆవిష్కరించారు. ఆదివారం డెల్టా స్కూల్ కార్యాలయంలో జరిగిన వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు బొజ్జ సురేశ్ అధ్యక్షతన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షులు మోత్కూరి రామచంద్రరావు హాజరై మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక సైకాలజిస్ట్ కౌన్సిల్ ఏర్పాటు చేయాలని అదేవిధంగా ప్రతి ఒక శాఖలో ఒక సైకాలజిస్ట్ ఉండాలని స్కూలు కాలేజీలు ఎంతో మంది మానసికంగా బాధపడుతున్నారు అని అన్నారు.ఈ కార్యక్రమంలో సైకాలజిస్టులు శివుడు, అపర్ణ, శ్రీవిద్య, అనిల్ కుమార్, నిరజ, వెంకటేశ్వర్లు, గోవర్ధన్, శంకర్ నాయక్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఓసి చెక్కును అందజేసిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని దాసిరెడ్డి గూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేవరపల్లి భూపాల్ రెడ్డి తల్లి దేవరపల్లి ధనమ్మ అనారోగ్యంతో హైదరాబాదులోని నిమ్స్ హాస్పిటల్ చికిత్స పొందుతున్నది. వైద్య ఖర్చుల నిమిత్తం భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి 5,00,000/- రూపాయల ఎల్ఓసి చెక్కుని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు అప్పిడి లక్ష్మారెడ్డి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన సాధికారత శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న ఆత్రం సుగుణక్క

నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ లో తెలంగాణ ప్రభుత్వం ట్రైకార్-గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వారం రోజులపాటు గిరిజన సాధికారత శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నారు. మొదటి రోజు ఆదివారం ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణక్క హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి దీపాదాస్ మున్షి, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను సుగుణక్క మర్యాదపూర్వకంగా కలిశారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఆదివాసీ, గిరిజనుల జీవన విధానం, సంస్కృతి సాంప్రదాయాలపై పలువురు నాయకులతో సుగుణక్క చర్చించారు.

తెలంగాణ సేన

సోమవారం,06, జనవరి, 2025

## కనిపించని రోడ్డు మార్గాలు.. ఇబ్బందుల్లో వాహనదారులు



మండలంలో మంచు ముసురేసుకుంది. ఉదయం 8 గంటలు దాటినా రోడ్డు మార్గాలు, వీధులతో పాటు 10అడుగుల మేర ఎదురుగా వచ్చే మనుషులు సైతం కనిపించనంతగా మంచు కురిసింది. దీంతో హెడ్‌లైట్లు వేసుకున్నా రహదారులు కనిపించక వాహనదారులు అవస్థలు ఎదుర్కొన్నారు, ఇటువంటి సమయాలలో ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని వాహనదారులు జాగ్రత్తగా ఉండాలని పోలీస్ శాఖ వారు హెచ్చరించారు.దట్టమైన పొగమంచు కమ్ముకోవడంతో వృద్ధులు బయటకు రాలేకపోయారు. దీంతో చిన్నపెద్దా అన్న తేడా లేకుండా చలిపులి అందరినీ గజగజ వణికించింది.

## ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**-సువెన్ పరిసర ప్రజలకు సువెన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిభిరం**



నిరుపేదలు ఉచిత వైద్య శిభిరాలను సద్వినియోగం చేసుకొని తమ ఆరోగ్యాన్ని మెరుగుపర్చుకోవాలని సువెన్ ఫార్మ హెడ్ ఎం.రమేష్ బాబు అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని భరోసా సెంటర్లో సువెన్ ఫార్మా ఆధ్వర్యంలో మెడికవర్ ఆసుపత్రి వైద్య బృందంచే ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిభిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. సువెన్ పరిసర ప్రాంతాల ప్రజలు దూర ప్రాంతాల్లో ఉండే పెద్దసుపత్రులకు వెళ్ళే అవసరం లేకుండా అక్కడి ఆసుపత్రి వైద్యబృందంచే ఈ ఉచిత వైద్య శిభిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సువెన్ ఫార్మా ఆధ్వర్యంలో ప్రతి నెల ఇలాంటి ఉచిత వైద్య శిభిరాలను ఏర్పాటు చేసి అవసరమైన మందులు పంపిణీ చేస్తామని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. ఈ శిభిరంలో గైనకాలజీ, ఆర్థోపెడిక్, కార్డియాలజీతో పాటు జనరల్ వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ నీలాబాయి లింగానాయక్, సీఎస్ఆర్ ఇంచార్జి పి.ఎస్.ఎన్.మూర్తి, హెచ్ఆర్ హెడ్ వెంకటరమణ, మెయింటెనెన్స్ పి.జె.రెడ్డి, ఇహెచ్ఎస్ పి.వి.రమణ, ప్రొడక్షన్ ఎం.వి.రమణ, డీవీఎస్, అడ్మినిస్ట్రేషన్ సైదులు, విజయచక్రునాయక్, జీవన్, శంకర్ నాయక్, శివరాంనాయక్, లింగానాయక్ తో పాటు సువెన్ హెచ్ఎడిలు, ఉద్యోగులు, పరిసర ప్రాంతాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మనల్ని మనం రక్షించుకోవడం కొరకే కరాటే



మనల్ని మనం రక్షించుకోవడానికి కరాటే ఎంతో అవసరం అని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, టిపిసిసి సభ్యులు పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో స్థానిక బేబీ మూన్ స్కూల్లో సుమన్ షోటోఖాన్ స్పోర్ట్స్ కరాటే దు అకాడమిక్ ఇండియా ఆధ్వర్యంలో కరాటే శిక్షణ పొందిన వారికి ఎల్లో బెల్ట్ 20, ఆరెంజ్ బెల్ట్ 20, గ్రీన్ బెల్ట్ 8, బ్లూ బెల్ట్ 2, పర్పుల్ బెల్ట్ 1, సర్టిఫికెట్స్ అందజేసి అనంతరం మాట్లాడారు ఆత్మరక్షణ కు కరాటే ఎంతో ఉపయోగపడుతుందని ప్రస్తుత పరిస్థితుల్లో చిన్నారులు కరాటే నేర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని తెలిపారు. కరాటే లో శిక్షణ పొందడం వల్ల ఆత్మరక్షణ తో పాటు శరీరక దృఢత్వం చేకూరుతుందన్నారు. కరాటే మాస్టర్ సుమన్ బాలురల తోపాటు బాలికల సైతం కరాటే శిక్షణ ఇవ్వడం అభినందనీయమని అన్నారు. కరాటే విద్యార్థులకు, కరాటే ఆర్గనైజేషన్ వారికి కావలసిన సహాయ సహకారాలు తప్పకుండా అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు నూకల సుదర్శన్ రెడ్డి, జిల్లా యూత్ అధ్యక్షులు కౌన్సిలర్ ఎలిమినేట్ అభినయ్, కుంభం రాజేందర్, అన్నెపర్తి రాజేష్, చివ్వేంల మండల అధ్యక్షులు వీరన్న నాయక్, అబ్దుల్ రహీం, కర్ణాకర్ రెడ్డి, పందిరి మల్లేష్, చెంచల నిఖిల్ నాయుడు, కరిముల్లా బేగ్, మద్దెబోయిన శ్రీనివాస్, సీనియర్ కరాటే మాస్టర్లు జేవి రమణ, సూర్య, ఆర్ సతీష్, కోల నాగరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## రైతును రాజు చేయడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోంది

**-మేడంపల్లి వద్ద సాదర్ మట్కా కడెం కెనాల్ ద్వారా యాసంగి పంట సాగుకు నీరు విడుదల**

**-ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్**



రైతన్న సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. ఆదివారం ఖానాపూర్ మండలంలోని మేడంపల్లి వద్ద గల సదర్మట్ కెనాల్ ద్వారా దిగువన యాసంగి పంట సాగుకు నీటిని విడుదల చేసి, అదేవిధంగా కడెం ప్రాజెక్టు కెనాల్ ద్వారా కడెం, దస్తురాబాద్, జన్నారం, దండెపల్లి మండలాల రైతుల పంట సాగుకు నీరును విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతును రాజు చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. వరంగల్ డిక్లరేషన్ లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుతున్నామన్నారు. రైతు సంక్షేమాన్ని కోరే ఏకైక ప్రభుత్వం తమదని పేర్కొన్నారు. సధర్మాట్ కెనాల్ ను అభివృద్ధి పర్చి రైతుకు మేలు చేకూరేలా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. రైతులెవరు దిగులు చెందకుండా అధికారుల సూచనల మేరకు పంటలను పండించాలని సూచించారు. ప్రతి పంటకు నీరందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి కి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపిన ఉమ్మడి నల్లగొండ జిల్లా బీఆర్ఎస్ నేతలు



ఎర్రవెల్లి కెసిఆర్ వ్యవసాయ క్షేత్రంలో నూతన సంవత్సరం సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ని ఈరోజు మాజీ మంత్రి గుంతకుంట జగదీశ్వర్ రెడ్డితో కలిసి శుభాకాంక్షలు తెలిపిన నల్గొండ జిల్లా శాసనమండలి సభ్యులు ఎంసి కోటిరెడ్డి మరియు ఉమ్మడి నల్గొండ జిల్లా మాజీ ఎమ్మెల్యేలు,బి.ఆర్.యస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు..

## నారాయణపురం పోలీస్ స్టేషన్ ఎస్సై జగన్ ఆధ్వర్యంలో వాహనాల ముమ్మర తనిఖీలు




సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రం పోలీస్ స్టేషన్ ఎస్సై జగన్ ఆధ్వర్యంలో పోలీసు వారు వాహనాలను ఉమ్మరతనిఖీలు చేశారు.ఈ నేపథ్యంలో ఎస్సై జగన్ వాహనాల్లో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడకూడదని డ్రైవింగ్ లైసెన్స్,లేని వారు తీసుకోవాలని హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని,మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, వాహనాలకు తప్పనిసరిగా నెంబర్ ప్లేటు ఉండాలని తెలియజేశారు.ఇట్టి నియమ నిబంధనలను అతిక్రమించిన యెడల కఠిన చర్యలు ఉంటాయని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పిఎస్ఐ శ్రీను,ఏఎస్ఐ మహేందర్ రెడ్డి,హెడ్ కానిస్టేబుల్ శ్యాంసుందర్ రెడ్డి,పిసి నరేష్,కార్తీక్, హెచ్ జి.కొంగరి జంగులు,అన్వర్, తదితరులు,పాల్గొన్నారు

## రామప్ప కాలనీ శివాలయం నిర్మాణ కమిటీ ఎన్నిక

గణపురం మండలంలోని సింగరేణి రామప్ప కాలనీలో నూతనంగా నిర్మించనున్న శివాలయానికి ఆదివారం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వెలబోయిన సురేందర్, జనరల్ సెక్రటరీగా భైరబోయిన కొమురయ్య, ప్రధాన కమిటీ సభ్యులుగా మేక సిద్దయ్య ,భాస్కర్ రెడ్డి ఓరం లక్ష్మణ్ తండ్ర ముగిలి రేణికుంట్ల సమ్మయ్య కుందేళ్ళ మల్లయ్య, కోటేశ్వరరావు రమణారెడ్డి, కే శ్రీనివాసరావు, కోశాధికారులుగా మేక సిద్దయ్య తుమ్మ మురళి కే శ్రావణ్ కుమార్ శ్రీనివాస్ రెడ్డిలు ఎన్నికయ్యారు.

## విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే




విద్యారులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు ముఖ్య పాత్ర పోషిస్తున్నారని మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు.సమాజ నిర్మాణం లో ఉపాధ్యాయుల పాత్ర మరువలేనిదని అన్నారు. భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి ని పురస్కరించుకొని తెలంగాణ మోడల్ స్కూల్ టీచర్స్ అసోసియేషన్ సూర్యాపేట జిల్లా ఆధ్వర్యంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు భూతం యాకమల్లు అధ్యక్షతన సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ లక్ష్మి గార్డెన్స్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన సావిత్రిభాయి ఫూలె అవార్డ్స్ -2025 ప్రధానోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై జిల్లా వ్యాప్తంగా ఎంపికైన ఉత్తమ మహిళా ఉపాధ్యాయురాళ్లకు మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి అవార్డులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం గర్వించదగ్గ గొప్ప సంఘ సంస్కర్త సావిత్రి బాయి పూలే అన్నారు.తొలి మహిళా ఉ ధ్యాయురాలిగా ఆమె జీవితం అందరి ఆదర్శనీయమని అన్నారు. మహిళల చైతన్యంతోనే సమాజంలో పూర్తిస్తాయి అభివృద్ధి జరుగుతుందని అన్నారు. మహిళలు అన్నిరంగాలలో రానించాలని సావిత్రిబాయి ఎన్నో పోరాటాలు చేశారని అన్నారు. మహిళలను విద్యావంతులను చేయాలన్న మహాత్మా జ్యోతిరావ్ పూలే గొప్ప ఆలోచనతో ముందుగా తన సతీమణి నే చదివించి ఉ పాధ్యాయురాలిని చేశాడని, అయన మార్గంలోనే సావిత్రి బాయి ఎంతోమంది మహిళలను చైతన్య వంతుల్ని చేసిందని కొనియాడారు. ఇంటిని చక్కదిద్దినట్టే సమాజాన్ని చక్కదిద్దడంలో మహిళల పాత్ర ఎంతో కీలకమని, అటువంటి మహిళా ఉ పాధ్యాయురాళ్లను సత్కరించుకోవడం గొప్ప విషయమని తెలిపారు. మహిళా ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమాన్ని చేపట్టిన మోడల్ స్కూల్ బృందానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. వచ్చే ఏడాది ఇటువంటి కార్యక్రమాన్ని మరింత ఘనంగా నిర్వంచుకుందామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సి పూల రవీందర్, బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు చల్లమల్ల నర్సింహ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు దామెర శ్రీనివాస్, రాధాకృష్ణ, వేణుగోపాల్ రెడ్డి, సౌజన్య, పెద్దసంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రాజకీయ లబ్ధి కోసం రైతులను వాడుకోవద్దు



రెండు పర్యాయాలు శాసనసభ్య లుగా మరియు సుదీర్ఘకా రమణారెడ్డి గారి వ్యాఖ్యలు రైతులను అయోమయానికి గురి చేసేలా ఉన్నాయని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు ఈరోజు మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతు భరోసా పథకంపై విధివిధానాలు మంత్రి మండలి ఖరారు చేస్తూ ఉండగా ఊహాగానాలతో రాజకీయ లబ్ధి కోసం రైతులను తప్పుదోవ పట్టించడం విడ్డూరంగా ఉందన్నారు గతంలో సాగుకు యోగ్యం కానీ భూములకు రైతుబంధు ఇచ్చి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన టిఆర్ఎస్ ప్రభుత్వం అట్టి తప్పిదాలు జరగకుండా సాగు చేసే రైతుకు రైతు భరోసా ద్వారా పంట సాయం అందించాలని ప్రభుత్వం విధి విధానాలు ఖరారు చేస్తుంటే విమర్శలు చేయడం సిగ్గుచేటని అన్నారు. గతంలో రైతులకు రెండుసార్లు లక్ష రూపాయల లోపు రుణమాఫీ చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన టిఆర్ఎస్ ప్రభుత్వం కనీసం రైతులు తీసుకున్న రుణాలకు మిత్తిలు కూడా మాఫీ చేయలేదని, ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల లోపు రుణమున్న రైతులకు 21 వేల కోట్లు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుంది అన్నారు ఇంకా ఏమైనా లోపాలుంటే రాబోయే కాలంలో మిగిలిన రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ చేసి తీరుతుంది అన్నారు. గత ప్రభుత్వంలో రైతులు వరి వేస్తే ఊరే అని రైతు పండించిన వారి ధాన్యాన్ని కొనముగాక కొనము అని టిఆర్ఎస్ ప్రభుత్వం దబాయించిందని అన్నారు. సన్న రకం వరి ధాన్యాన్ని పండించిన రైతుకు 500 రూపాయల బోనస్ ఇచ్చి వరి పండించే రైతును ప్రోత్సహిస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని అన్నారు. ఇకనైనా టిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బద్నాం మానుకోవాలని లేకపోతే రాబోయే రోజుల్లో మొన్న సార్వత్రిక ఎన్నికల్లో పట్టిన గతే మళ్లీ పడుతుందన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు చిందం రవి ప్రపంచ రెడ్డి రాజిరెడ్డి రాజు రాజేందర్ కట్టయ్య వీరన్న రాము తదితరులు పాల్గొన్నారు

## మహిళల చిన్నారుల భద్రత ప్రభుత్వాల బాధ్యత

**-ఐద్వా జిల్లా కార్యదర్శి పాలడుగు ప్రభావతి**



మహిళల చిన్నారుల భద్రత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల బాధ్యత అని వీరనారి ఐలమ్మ ట్రస్ట్ కన్వీనర్ మేకల వరుణ ఐద్వా జిల్లా కార్యదర్శి పాలడుగు ప్రభావతి తెలిపారు. ఈరోజు నల్లగొండలోని బాల భవనంలోవీరనారి ఐలమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో సెమినార్ జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలల హక్కుల సాధనకై బాలల రక్షణ కై పోరాడతామన్నారు. మహిళలు బాలల పౌష్టిక ఆహారం అందకపోవడం వలన దేశంలో రక్తహీనతకు గురవుతున్నారని తెలిపారు. పౌష్టికాహారం అందించుటకు ప్రభుత్వాలు బాధ్యత తీసుకోవాలని అన్నారు.దేశంలో నానాటికి చిన్నారులపై మహిళలపై దాడులు దౌర్జన్యాలు అత్యాచారాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో ఆడపిల్లల నిష్పత్తి రోజురోజుకు తగ్గిపోతుందని తెలిపారు. దీనివలన అనేక దుష్ప్రభావాలు సమాజం పై పడుతుందని తెలిపారు. చదువుకున్న మహిళలకు ఉపాధి కల్పించాలని తెలిపారు.నేడు మద్యం మత్తు పదార్థాల వలన యువత పెడదారి పడుతుందని తెలిపారు.మద్యం వల్లనే అనేక అఘాయిత్యాలు జరుగుతున్నాయని అన్నారు.సోషల్ మీడియా ప్రభావం విచ్చలవిడిగా వస్తున్న దృశ్యాలు సీరియల్స్ అశ్లీల సినిమాలతో అనేక ప్రభావాలు మహిళలపై పడి వారికి రక్షణ కరువైందని తెలియజేశారు వీటిని ప్రభుత్వాలే నియంత్రించాలని కోరారు.ముఖ్యంగా నేడు మహిళలకు జరుగుతున్న అన్యాయాలు అక్రమాలు దాడులపై సమగ్రంగా చర్చలు జరగవలసిన అవసరం ఉందని తెలిపారు. తల్లితండ్రులు పిల్లల భవిష్యత్తు పైన క్రమశిక్షణ పైన మంచి మార్గం నడవడిక పైన బాధ్యత తీసుకోవాలని తెలిపారు.నేటి బాలలే రేపటి పౌరులని వారి బంగారు భవిష్యత్తుకు ఐలమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.ఐలమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో మహిళల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యురాలు మంజుల, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేసిన ఎమ్మెల్యే : కుంభం



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని గోపరాజు పల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ నీలం లలిత భర్త కాంగ్రెస్ నాయకులు నీలం బాబురావు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబానికి భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో 25,000/- ఆర్థిక సహాయం కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వలిగొండ మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, పట్టణ అధ్యక్షులు కంకల కృష్ణయ్య, కాసుల వెంకన్న, బద్దం సంజీవరెడ్డి, సామ రాంరెడ్డి, ఆరూరి నరసింహ, కొండూరు భాస్కర్, గోపరాజు పల్లి కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు సలిగంజి బిక్షపతి, పులగూర్ల లింగారెడ్డి, పాలకూర మల్లేశం, చిల్లర స్వామి, సిపిఎం నాయకులు గాజుల ఆంజనేయులు, వెంకటేశం, మృతుని కుటుంబ సభ్యులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చక్కని ఆరోగ్యం

## ఈ జ్యూస్‌లతో షుగర్ లెవెల్ కంట్రోల్ అవుతుంది!



దీపావళి పండుగ ఆనందం, దీపాలు, తీపికి చిహ్నం. ఈ సమయంలో మనమందరం చాలా స్వీట్లను తినేసి ఉంటాం. ఇది మన ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తుంది. ముఖ్యంగా మీరు చక్కెర స్థాయిని పెంచడం, తగ్గించడం వంటి సమస్యలను కలిగి ఉంటే చింతించాల్సిన అవసరం లేదు. కొన్ని ఆరోగ్యకరమైన గ్రీన్ జ్యూస్‌ల గురించి మీకు తెలియజేస్తున్నాము. వీటిని తీసుకోవడం ద్వారా మీరు మీ చక్కెర స్థాయిని సమతుల్యం చేసుకోవచ్చు. వీటిని తాగడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి తెలుసుకుందాం. ఈ రసం మీ శరీరాన్ని హైడ్రేట్ గా ఉంచుతుంది. మీ చక్కెర స్థాయిని సమతుల్యం చేయడంలో సహాయపడుతుంది. పాలకూరలో పీచు పదార్థం ఎక్కువగా ఉంటుంది. దోసకాయలో నీరు ఎక్కువగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ఈ జ్యూస్ తాగడం వల్ల శరీరంలో షుగర్ స్పైక్ అవ్వదు. దీన్ని చేయడానికి మీరు సగం దోసకాయ మరియు 1 కప్పు పాలకూర తీసుకోవాలి. ఈ రెండింటినీ కలిపి మిక్సీలో గ్రైండ్ చేసి, నిమ్మరసం, కొద్దిగా బ్లాక్ సాల్ట్ వేసి కలిపి తాగాలి. సెలెరీ (కొత్తిమీర) తక్కువ కేలరీల ఆహారం. దీన్ని తీసుకోవడం వల్ల శరీరంలో బ్లడ్ షుగర్ లెవెల్స్ సమతుల్యంగా ఉంటాయి. ఈ జ్యూస్ తీసుకోవడం వల్ల గుండె ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. మధుమేహ వ్యాధిగ్రస్తులు దీపావళి, పండుగల సమయంలో ఈ జ్యూస్ తాగవచ్చు. దీన్ని చేయడానికి మీరు ఆకుకూరలను చిన్న ముక్కలుగా కట్ చేసి, రసం తీయడానికి జ్యూసర్‌లో వేయాలి. ఆ తరువాత తేనెలో నిమ్మరసంతో కలిపి త్రాగాలి. కాకరకాయ చేదు అయినప్పటికీ మధుమేహ వ్యాధిగ్రస్తులకు ఒక వరం. కాకరకాయలో ఉండే సమ్మేళనాలు ఇన్సులిన్ స్థాయిలను నియంత్రిస్తాయి.

## చలికాలంలో పెరుగు తినవచ్చా..!



చలికాలం నెమ్మదిగా మొదలవుతోంది. అయితే చలికాలంలో చాలామంది అనేక రకాల చిట్కాలను ఉపయోగిస్తూ ఉంటారు. ఆరోగ్య విషయంలో అలాగే అందం విషయంలో రకరకాల విషయాలను ఫాలో అవుతూ ఉంటారు. ముఖ్యంగా చలికాలంలో చర్మం జుట్టు వంటివి నిర్జీవంగా మారుతూ ఉంటాయి

.అలాగే చలినుంచి మనల్ని మనం రక్షించుకోవాలి. ఈ సీజన్ లో వేడివేడి పదార్థాలు తినడం చాలా మంచిదని నిపుణులు చెబుతున్నారు. సీజన్ మారినప్పుడల్లా మనం తినే ఆహారం విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. చాలామంది చలికాలంలో పెరుగు తినడానికి ఆలోచిస్తూ ఉంటారు. మరి ఇంతకీ చలికాలంలో పెరుగు తినవచ్చా తినకూడదా? ఆరోగ్య నిపుణులు ఏం చెబుతున్నారో ఇప్పుడు మనం తెలుసుకుందాం.. పెరుగులో ఎన్నో రకాల పోషకాలు ఉంటాయి. పెరుగు చెడు బ్యాక్టీరియాను తొలగించి మంచి బ్యాక్టీరియా సంఖ్యను పెంచుతుంది. దీనిలో ఎన్నో రకాల విటమిన్లు, ప్రోటీన్లు, మెగ్నీషియం, కాల్షియం, పొటాషియం వంటివి ఎక్కువ మొత్తంలో ఉంటాయి. చలికాలంలో పెరుగును తినకూడదట. ఎందుకంటే ఇది శ్లేష్మం, ఇతర గ్రంథుల స్రావాన్ని పెంచుతుంది. అంతేకాదు సైనసైటిస్, ఆస్తమా, జలుబు, దగ్గు, గొంతు నొప్పి, జ్వరం వంటి సమస్యలను కూడా పెంచుతుందని చెబుతున్నారు. అందుకే ఈ సమస్యలు ఉన్నవారు దీనికి దూరంగా ఉండాలని, పెరుగును రాత్రిపూట అస్సలు తినకూడదని చెబుతున్నారు. కాగా పెరుగులో మన గట్ కు అవసరమైన మంచి బ్యాక్టీరియా పుష్కలంగా ఉంటుంది. ఇది పులియబెట్టబడుతుంది. కాబట్టి పెరుగుతో పాటు పులియబెట్టిన ఆహారాలను తింటే మన రోగనిరోధక శక్తి పెరుగుతుందట.

## గోరువెచ్చని ఉప్పు నీళ్ల వల్ల ఏకంగా అన్ని రకాల ప్రయోజనాలా!



గోరు వెచ్చని ఉప్పునీరు వల్ల ఎన్నో రకాల ప్రయోజనాలు ఉన్నాయి అన్న విషయం అందరికీ తెలిసిందే. వీటిని తరచుగా తీసుకోమని వైద్యులు సైతం చెబుతూ ఉంటారు. ముఖ్యంగా గొంతు నొప్పి జలుబు అలర్జీ వంటివి ఎక్కువగా ఉన్నప్పుడు ఈ గోరువెచ్చని ఉప్పు నీరు ఉపశమనం కలిగిస్తుందని చెబుతుంటారు. ఈ నీరు త్రాగడం వలన మీరు హైడ్రేటెడ్ గా ఉండటానికి సహాయపడుతుందట. కానీ ఉప్పు నీరు సరైన ఎలక్ట్రోలైట్ బ్యాలెన్స్‌ను నిర్వహించడానికి సహాయపడుతుంది. మానవ శరీరం ఉత్తమంగా పనిచేయడానికి, సోడియం, పొటాషియం, కాల్షియం, మెగ్నీషియంతో సహా ఎలక్ట్రోలైట్ ల ఖచ్చితమైన సమతుల్యత అవసరం అని చెబుతున్నారు. కాబట్టి, మీరు ఉప్పు నీటిని మితంగా తీసుకుంటే, శారీరక శ్రమ సమయంలో, వేడి పరిస్థితుల్లో లేదా అనారోగ్యం సమయంలో కోల్పోయిన ఈ ముఖ్యమైన ఎలక్ట్రోలైట్ లను తిరిగి నింపడంలో ఇది సహాయపడుతుంది. మీరు ఉప్పు నీరు తాగితే మీ కండరాలు, నరాలు, శరీర వ్యవస్థలు మరింత ప్రభావవంతంగా పనిచేస్తాయని చెబుతున్నారు. అదేవిధంగా మితంగా వినియోగించినప్పుడు, ఉప్పునీరు మెరుగైన జీర్ణక్రియను ప్రోత్సహించడంలో సహాయపడుతుందట. ఉప్పు నీరు ప్రేగు కదలికలకు సహాయపడుతుందట. అలాగే ఇది జీర్ణ ద్రవాల స్రావాన్ని పెంచుతుంది, ఇది కడుపులో ఆహారాన్ని విచ్ఛిన్నం చేయడంలో సహాయపడుతుందని చెబుతున్నారు. పోషకాల శోషణను పెంచుతుంది. ఇంకా, ఇది కడుపు pH స్థాయిని నియంత్రించడంలో సహాయపడుతుంది, ఇది సాధ్యమైనంత ఉత్తమమైన జీర్ణక్రియకు అవసరం. ఎఉప్పునీరు తాగడం వల్ల నిర్విషీకరణ లక్షణాలు ఉండవచ్చు, ఇది చెమట ద్వారా మీ శరీరం నుండి విషపూరిత సమ్మేళనాలను బయటకు పంపడంలో సహాయపడుతుంది. అదనంగా, ఉప్పునీరు మూత్రపిండాలు , కాలేయాలను సక్రియం చేస్తుంది, ఇది శరీరం వ్యర్థాలను తొలగించడంలో సహాయపడుతుంది. ఇది మొత్తం ఆరోగ్యం, శ్రేయస్సును మెరుగుపరుస్తుందట.

## మీరు అతిగా తింటున్నారా..?

నేడు దేశవ్యాప్తంగా దీపావళి పండుగను ఘనంగా జరుపుకుంటున్నారు. వెలుగులు, ఆనందాల పండుగ మనందరికీ చాలా ప్రత్యేకమైనది. దీపావళి పండుగ వచ్చిందంటే చాలు ఇళ్లలో రకరకాల రుచికరమైన వంటకాలు తయారవుతాయి. ఈ రుచికరమైన వంటల కోసం అత్యాశ చాలా గొప్పది. చాలాసార్లు మనం అతిగా తింటాం. అతిగా తినడం వల్ల మన బరువు పెరగడమే కాకుండా అనేక వ్యాధులకు కూడా ఆహ్వానం పలికినట్లు అవుతోంది. కాబట్టి దీపావళి సందర్భంగా అతిగా తినకుండా ఏం చేయాలో తెలుసుకుందాం. దీపావళి రోజున మీ ఆహారంపై శ్రద్ధ వహించండి. నెమ్మదిగా తినండి. హడావుడిగా తినడం వల్ల తెలియకుండానే అవసరానికి మించి తినాల్సి వస్తుంది. దీపావళికి చాలా రకాల వంటకాలు తయారుచేస్తారు. అన్నీ



ఒకేసారి తినే బదులు కొద్దికొద్దిగా తినండి. మీరు ప్రతి రెండు గంటలకు కొద్దిగా తినవచ్చు. దీపావళి సందర్భంగా నీరు ఎక్కువగా తాగండి. నీరు తాగడం వల్ల కడుపు నిండిన అనుభూతి కలుగుతుంది. మీరు తక్కువ తింటారు. ఇది కాకుండా నీరు మీ జీర్ణవ్యవస్థను కూడా ఆరోగ్యంగా ఉంచుతుంది. దీపావళి సమయంలో స్వీట్లతో పాటు పండ్లు, ఇతర వస్తువులను తినండి. దీనితో మీరు అవసరమైన పోషకాలను పొందుతారు. మీరు అతిగా తినకుండా ఉంటారు. దీపావళి సమయంలో కూడా క్రమం తప్పకుండా వ్యాయామం చేయండి. వ్యాయామం చేయడం వల్ల మీ ఆకలి తగ్గుతుంది. మీ జీర్ణవ్యవస్థ కూడా ఆరోగ్యంగా ఉంటుంది. తినేటప్పుడు ఆహారంపై మాత్రమే దృష్టి పెట్టండి. టీవీ చూస్తూనో, మొబైల్ వాడుతూనో తింటే తెలియకుండానే ఎక్కువ తింటారు. దీపావళి ప్రధాన ఆకర్షణ స్వీట్లు.

లఒకానీ వాటిని తక్కువ పరిమాణంలో తినండి. లేకుంటే అది ఆరోగ్యంపై చెడు ప్రభావం చూపుతుంది. దీపావళి రోజున భోజనం చేయడమే కాకుండా స్నేహితులు, కుటుంబ సభ్యులతో కూడా గడపవచ్చు. ఇది ఆహారం నుండి మీ దృష్టిని మళ్లిస్తుంది. మీరు అతిగా తినకుండా ఉంటారు.

## పరగడుపున పచ్చి మొలకలు తింటే ఏం జరుగుతుందో మీకు తెలుసా?



మొలకెత్తిన గింజల వల్ల ఎన్నో రకాల ప్రయోజనాలు ఉన్నాయి అన్న విషయం మన అందరికీ తెలిసిందే. వీటిని తరుచుగా తీసుకోవడం వల్ల ఎన్నో రకాల ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. అందుకే వైద్యులు కూడా వీటిని తినమని చెబుతూ ఉంటారు. మొలకెత్తిన గింజలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ఈ గింజల్లో విటమిన్ ఏ, విటమిన్ సి, విటమిన్ బి 1, విటమిన్ బి6, విటమిన్ కె వంటివి ఎక్కువ ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. అలాగే వీటిలో పీచు, ఫోలేట్, ఒమేగా త్రీ, కొవ్వు ఆమ్లాలు కూడా పుష్కలంగా ఉంటాయి. అందుకే రోజువారి డైట్ లో వీటిని ఉపయోగించమని చెబుతుంటారు. వీటిని తినటం వల్ల జీర్ణ క్రియ మెరుగుపడటంతో పాటుగా బ్లడ్ షుగర్ లెవెల్స్ కూడా అదుపులో ఉంటాయట. గుండె జబ్బులు రాకుండా కాపాడుతాయని, అయితే వీటిని మనకి నచ్చినట్లుగా తినటం వలన ఫుడ్ పాయిజన్ జరిగే ప్రమాదం కూడా ఉందని చెబుతున్నారు. పచ్చి మొలకలలో హానికరమైన బ్యాక్టీరియా ఉండడం వలన 12 నుంచి 72 గంటలు దాటిన తర్వాత ఈ పచ్చి మొలకలు తింటే ఫుడ్ పాయిజనింగ్ జరిగే అవకాశం ఉంటుందట. దీని వలన అతిసారం, కడుపునొప్పి, వాంతులు వంటివి కలుగుతాయి. పచ్చి మొలకలని డైరెక్ట్ గా తినటానికి చాలామందికి ఇబ్బందిగా ఉంటుంది, వాటిని కొద్దిగా నూనెలో వేడి చేయడం వలన వాటిలోని బ్యాక్టీరియా చనిపోతుంది. నూనెలో వద్దనుకుంటే ఉప్పు నీటిలో ఐదు నుంచి పది నిమిషాలు ఉడకబెట్టాలి. ఈ విధంగా మొలకలను వాడటం వలన మీ జీర్ణవ్యవస్థలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తవట. అంతేకాకుండా మీ జీర్ణ వ్యవస్థ మరింత మెరుగ్గా పోషకాలను గ్రహిస్తుందని చెబుతున్నారు.

అయితే మొలకెత్తిన గింజలు తినే విషయంలో ఇంకా ఎటువంటి సందేహాలు ఉన్నా వైద్యుల సలహా తీసుకోవడం మంచిదని చెబుతున్నారు.

## జీడిపప్పు, బాదంపప్పు.. రెండింటిలో ఏది మంచిది..!



మనం నిత్యం తీసుకునే ఆహారమే మన ఆరోగ్యాన్ని నిర్ణయిస్తుంది. కానీ ప్రస్తుత కాలంలో చాలా మంది జంక్ ఫుడ్ కి అలవాటు పడి తమ చేతులారా అనేక ఆరోగ్య సమస్యలను కొని తెచ్చుకుంటున్నారు. ఏ ఆహారాన్ని తీసుకోవడం వలన మేలు కలుగుతుందనే విషయాన్ని తెలుసుకోలేకపోతున్నారు. శరీరంలో ఎప్పుడైతే పోషకాహారలోపం ఏర్పడుతుందో అనేక వ్యాధులు మనల్ని చుట్టుముడతాయి. మరి ఇలా వ్యాధుల బారిన పడకుండా ఉండాలంటే మన శరీరానికి పోషకాలు ఉన్న ఆహారం అందించడం ఎంతో అవసరం. మన శరీరానికి కావలసిన మంచి పోషకాలు అందించడంలో డ్రైఫ్రూట్స్ ముఖ్య పాత్ర వహిస్తాయి. రోజూ డ్రై ఫ్రూట్స్ తింటే పలు అనారోగ్య సమస్యలను దూరం చేయడంలో కీలకపాత్ర పోషిస్తాయి. అందుకే రోజువారీ ఆహారంలో నట్స్ తీసుకోవాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. డ్రై ఫ్రూట్స్ లో ఎక్కువగా వాడేవి బాదం, జీడిపప్పు. ఈ రెండింటిలోనూ గ్లూటెన్ లేకుండా విటమిన్స్ పుష్కలంగా ఉంటాయి. బాదం ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. బాదంలో మోనోశాచురేటెడ్ కొవ్వు అధికంగా ఉంటుంది. ఇది గుండె సంబంధిత ప్రాణాంతక వ్యాధులను తగ్గించడంలో సహాయపడుతుంది. ఇతర గింజలతో పోలిస్తే బాదంలో అత్యధికంగా ఫైబర్ ఉంటుంది. విటమిన్ ఇ కూడా పుష్కలంగా ఉండటం వలన యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేసే బాదం పప్పు బరువును తగ్గించడంలో సహకరిస్తుంది. బాదం పప్పును రెగ్యులర్ గా తినటం వలన మెదడు ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలోనూ, మధుమేహ లక్షణాలు తగ్గించటానికి, మానసిక ఒత్తిడి తగ్గించటానికి సహకరిస్తుంది. జీడిపప్పు తినటానికి రుచిగా ఉండటమే కాదు.. ఇతర గింజలతో పోలిస్తే జీడిపప్పులో కొవ్వు శాతం తక్కువగా ఉంటుంది. దీనిలో 82 శాతం కొవ్వుతోపాటు అన్ సాచురేటెడ్ ఫ్యాట్స్ కూడా ఉంటాయి. ఈ అన్ సాచురేటెడ్ ఫ్యాట్ లో 66 శాతం గుండెకు రక్షణ కల్పించే మోనోశాచురేటెడ్ కొవ్వు ఉంటుంది. జీడిపప్పులో జింక్, ఐరన్, మెగ్నీషియం వంటి పోషకాలు కూడా పుష్కలంగా ఉంటాయి. జీడిపప్పులో ఉండే ఐరన్ రక్త కణాలకు ఆక్సిజన్‌ను అందించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. అంతేకాకుండా రక్తహీనతను నివారిస్తుంది. ఇక మెగ్నీషియం జ్ఞాపకశక్తిని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఎముకలకు బలాన్ని ఇస్తుంది. అంతేకాక క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులను నివారించడంతోపాటు కంటి చూపు మెరుగుపరచడంలో సహాయపడుతుంది.

## రాత్రిపూట చపాతీలను తింటే ఏం జరుగుతుంది..?



అధిక బరువు సమస్యతో చాలా మంది బాధపడుతున్నారు. అధిక బరువు సమస్యతో బాధపడే వాళ్ళు డైట్ లో మార్పులు చేసుకోవాలి. అలానే ఫిజికల్ యాక్టివిటీకి కాస్త సమయాన్ని ఇవ్వాలి. అధిక బరువు సమస్య ఉన్నవాళ్లు ఎటువంటి ఆహారం తీసుకోవాలి..?, ఎటువంటివి తీసుకోకూడదు అనేది డాక్టర్ ని అడిగి తెలుసుకోవాలి. అధిక బరువు ఉన్నవాళ్లు హై క్యాలరీ ఆహార పదార్థాలను తీసుకోవడం మంచిది కాదు. అధిక బరువు సమస్యతో బాధపడే వాళ్ళు ఆహారం బాగా జీర్ణమయ్యేటట్టు చూసుకుంటూ ఉండాలి. అదే విధంగా తక్కువ క్యాలరీలు ఉండే ఆహారం తీసుకోవడం మంచిది. ఇతర అనారోగ్య సమస్యలు కలగకుండా చూసుకోవడం చాలా అవసరం. అయితే చాలా మందిలో ఉండే సందేహం ఏంటంటే.. అధిక బరువు ఉన్న వాళ్ళు చపాతీ తినొచ్చా..?, తినకూడదా..? ఒకవేళ తినొచ్చు అంటే ఎటువంటి ప్రయోజనాలు పొందొచ్చు అని. జీవనశైలి మారడం వలన చాలా మంది అధిక బరువు సమస్యతో బాధపడుతున్నారు.

వ్యాయామం చేయకపోవడం, ఎక్కువ క్యాలరీలు ఉండే ఆహారం తీసుకోవడం వలన చాలా మంది అధిక బరువుతో బాధపడుతున్నారు.

నిజానికి ఇది చాలా ప్రమాదకరం. బరువు తగ్గాలని రాత్రిపూట అన్నం మానేసి చాలా మంది జొన్న రొట్టెలు, చపాతీలు, రాగి రొట్టెలు వంటివి తింటూ ఉంటారు. అయితే చపాతీలు మానేసి అన్నం తినడం కరెక్టా కాదా అనే విషయానికి వస్తే.. అన్నంతో ఎన్ని లాభాలు అయితే ఉంటాయో, చపాతీలు తినడం వలన కూడా అంతే లాభం.

# సినిమా

## పెళ్లైన ఆ స్టార్ హీరోను ప్రేమించి కెరీర్ నాశనం చేసుకున్న హీరోయిన్



సినీపరిశ్రమలో కథానాయికలుగా రాణించడానికి ఎంతో మంది అమ్మాయిలు ప్రయత్నిస్తుంటారు. ఎలాంటి బ్యాగ్రౌండ్, ఫ్యామిలీ సపోర్ట్ లేకుండా నటనపై ఆసక్తితో సినీప్రయాణం స్టార్ట్ చేసి ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్న నటీమణులు చాలా మంది ఉన్నారు. అందం, అభినయంతో వెండితెరపై ఓ వెలుగు వెలిగి సెపరేట్ ఫ్యాన్ బేస్ క్రియేట్ చేసుకుంటారు. కెరీర్ తొలినాళ్లల్లో చిన్న చిన్న పాత్రలు పోషించి.. ఆ తర్వాత హీరోయిన్లుగా మారారు. వీరితోపాటు ఇతర భాషల నుంచి టాలీవుడ్ ఇండస్ట్రీలో స్టార్ స్టేటస్ సంపాదించుకున్న హీరోయిన్స్ ఎక్కువే ఉన్నారు. కానీ ఒక్కసారి హీరోయిన్ గా క్రేజ్ సొంతం చేసుకుంటే ఆ తర్వాత చేసే చిన్న పోరపాట్లతో కెరీర్ నాశనం చేసుకుంటారు. అందులో ఈ హీరోయిన్ ఒకరు. వరుస సినిమాలతో కెరీర్ మంచి పీక్స్ లో ఉన్న సమయంలోనే పెళ్లైన హీరోను ప్రేమించింది. ఆ హీరోతో సహజీవనం చేసింది. ఇక ఈ విషయం ఆ హీరో భార్యకు తెలియడం.. ఆమె వార్నింగ్ ఇవ్వడం.. చివరకు ఇండస్ట్రీలో పెద్ద ఎత్తున చర్చ జరగడంతో ఆమె కెరీర్ క్లోజ్ అయ్యింది. ఇంతకీ ఆ వయ్యారి ఎవరో తెలుసా.. తనే నిఖిత. కథానాయికగా నటించిన మొదటి సినిమాతోనే సూపర్ హిట్ అందుకుంది నిఖిత. అప్పట్లో అందం, అభినయంతో కుర్రకారు ఫేవరెట్ కథానాయికగా మారిపోయింది. తెలుగు, తమిళ భాషలలో అనేక చిత్రాల్లో నటించి మెప్పించింది. ఒకప్పుడు ఆమెకు ప్రత్యేక ఫ్యాన్ బేస్ ఉండేది. అంతేకాదు.. అప్పుడు కుర్రాళ్ల డ్రీమ్ గర్ల్ అనే చెప్పాలి. 2002లో హాయ్ సినిమాతో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది. ఆ తర్వాత వచ్చిన 2003లో కళ్యాణ రాముడు సినిమాతో హిట్ అందుకుంది. ఇందులో వేణు తొట్టంపూడి హీరోగా నటించిన సంగతి తెలిసిందే. దీంతో తెలుగులో ఆమెకు వరుస ఆఫర్స్ క్యూ కట్టాయి. తెలుగులో సంబరం, ఖుషీ ఖుషీగా, ఏవండోయ్ శ్రీవారు, మహారాజశ్రీ వంటి చిత్రాల్లో నటించి గుర్తింపు తెచ్చుకుంది. ఇక నాగార్జున, అనుష్క జంటగా నటించిన డాన్ చిత్రంలో విలన్ పాత్రలో కనిపించింది. అయితే అప్పట్లో గ్లామర్ బ్యూటీగా ఫేమస్ అయిన నిఖిత.. కన్నడలో పలు చిత్రాల్లో నటించింది. అదే సమయంలో హీరో దర్శన్ ప్రేమలో పడింది. అప్పటికే దర్శన్ కు పెళ్లైంది. అయినా ఇద్దరు క్లోజ్ గా ఉంటూ .. చట్టాపట్టాలేసుకుని తిరిగారు. ఇక వీరిద్దరి రిలేషన్ షిప్ గురించి దర్శన్ భార్యకు తెలియడంతో ఆమె నిఖితకు వార్నింగ్ ఇచ్చింది. అయినప్పటికీ ఇద్దరిలో ఎలాంటి మార్పు రాకపోవడంతో చివరకు తన భర్తపై పోలీస్ కంప్లీట్ కూడా చేసింది. చివరకు పోలీసులు దర్శన్ ను అరెస్ట్ చేశారు.



## కొత్త లుక్‌లో అల్లు అర్జున్


సంధ్య థియేటర్ తొక్కిసలాట కేసులో అల్లు అర్జున్‌కి రెగ్యులర్ బెయిల్ లభించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే నేడు నాంపల్లి కోర్టుకు హాజరైన బన్నీ బెయిల్ పత్రాలు సమర్పించారు. న్యాయమూర్తి ముందు హాజరైన బన్నీ రూ.50 వేలు చొప్పున రెండు పూచీకత్తులకు సంబంధించిన పత్రాలను సమర్పించారు. అయితే బెయిల్ పత్రాలు సమర్పించడానికి వచ్చిన అల్లు అర్జున్ కొత్త లుక్‌తో దర్శనమిచ్చాడు. గత నాలుగు ఏండ్లుగా 'పుష్ప 2' సినిమా కోసమని గడ్డంతో పాటు జుట్టు పెంచిన అల్లు అర్జున్ తాజాగా అవి తీసేసి న్యూ లుక్‌తో దర్శనం ఇచ్చాడు. చాలా రోజులకు బన్నీ సాధారణ హెయిర్‌స్టైల్‌తో కనిపించడంతో ఇందుకు సంబంధించిన వీడియోలు, ఫొటోలు వైరల్‌గా మారాయి. గతేడాది డిసెంబర్‌లో విడుదలైన 'పుష్ప 2' సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్నాడు అల్లు అర్జున్. సుకుమార్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం రూ.1799 కోట్లకు పైగా గ్రాస్ వసుళ్లను రాబట్టింది. అయితే ఈ సినిమా అనంతరం అల్లు అర్జున్ త్రివిక్రమ్‌తో సినిమా చేయనున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇప్పటికే వీరిద్దరి కాంబోలో జులాయి, సన్ ఆఫ్ సత్యమూర్తి, అలా వైకుంఠపురంలో సినిమాలు వచ్చాయి. దీంతో మరోసారి ఈ కాంబోలో సినిమా వస్తుండటంతో భారీ అంచనాలు ఏర్పడ్డాయి

## ఆసుపత్రిలో చేరిన కియారా అద్వానీ?



బాలీవుడ్ నటి కియారా అద్వానీ అనారోగ్యం కారణంగా ముంబైలోని ఆసుపత్రిలో చేరినట్లు ఉదయం నుంచి వార్తలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ వార్తలను ఆమె ప్రతినిధి ఖండించారు. కియారా అద్వానీ ఏ ఆసుపత్రిలో చేరలేదని.. ఆమె ఆరోగ్యంగానే ఉందని బిజీ షెడ్యూల్ కారణంగా విశ్రాంతి తీసుకోవాలని అనుకుందని అంతే తప్ప సోషల్ మీడియాలో వస్తున్న కథనాలు ఫేక్ అని తెలిపారు. కియారా అద్వానీ నటిస్తున్న తాజా చిత్రం గేమ్ ఛేంజర్. రామ్ చరణ్ కథానాయకుడిగా.. నటిస్తున్న ఈ సినిమాకు శంకర్ దర్శకత్వం వహిస్తున్నాడు. దాదాపు 3 ఏండ్లకు పైగా షూటింగ్ జరుపుకున్న ఈ చిత్రం జనవరి 10న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలోనే వరుస ప్రమోషన్స్‌లో పాల్గొంటుంది కియారా. రీసెంట్‌గా ఆరోగ్యం బాలేక గేమ్ ఛేంజర్ ట్రైలర్ ఈవెంట్‌కి కూడా రాలేదు ఈ అమ్మడు. ముంబై ప్రమోషన్స్‌లో పాల్గొంటున్న ఈ అమ్మడు ప్రస్తుతం విశ్రాంతి తీసుకోబోతున్నట్లు తెలుస్తుంది. దిల్ రాజు నిర్మాణంలో వస్తున్న ఈ చిత్రంలో ఎస్‌జే సూర్య, నాజర్, ప్రకాష్ రాజ్, సునీల్, జయరామ్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

## 'దళపతి 69' సినిమా 'భగవంత్ కేసరి' రీమేక్ కాదు




గతేడాది గోట్ 'ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్' సినిమాతో హిట్ అందుకున్న తమిళ అగ్ర నటుడు దళపతి విజయ్ ప్రస్తుతం హెచ్. వినోద్ దర్శకత్వంలో ఒక సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. దళపతి 69 అంటూ వస్తున్న ఈ ప్రాజెక్ట్‌లో పూజ హెగ్డే కథానాయికగా నటిస్తుండగా.. ప్రేమలు బ్యూటీ మమితా బైజు కీలక పాత్రలో నటించబోతుంది. అయితే ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి గత కొన్ని రోజులుగా ఒక వార్త వైరల్ అవుతున్న విషయం తెలిసిందే. టాలీవుడ్‌లో బ్లాక్ బస్టర్ అందుకున్న బాలకృష్ణ భగవంత్ కేసరి సినిమాను దళపతి 69గా రీమేక్ చేస్తున్నట్లు.. ఇప్పటికే దీనికి సంబంధించిన తమిళం హక్కులను కూడా మేకర్స్ తీసుకున్నట్లు వార్తలు వచ్చాయి. అయితే తాజాగా ఈ వార్తలపై దర్శకుడు హెచ్.వినోద్ క్లారిటీ ఇచ్చాడు. ఈ సినిమా భగవంత్ కేసరి రీమేక్ కాదని.. ఇది ఒక ఒరిజినల్ కథ అని.. విజయ్‌కి ఈ చిత్రం పక్కా మాస్ కమర్షియల్ కమర్షియల్ ఎంటర్‌టైనర్ అవుతుందని తెలిపాడు. ఈ సినిమాకు అనిరుధ్ సంగీతం అందించనుండగా.. కన్నడ టాప్ బ్యానర్ కేవీఎన్ ప్రొడక్షన్ ఈ మూవీని నిర్మించనుంది. ఈ సినిమాను అక్టోబర్ 2025న వరల్డ్ వైడ్‌గా ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు చిత్రబృందం వెల్లడించింది.

## నాకు మీ సపోర్ట్ కావాలి..

**అభిమానులను రిక్వెస్ట్ చేస్తున్న 'డాకు మహారాజ్' నిర్మాత నాగవంశీ**



టాలీవుడ్ అగ్ర నిర్మాత నాగవంశీ అభిమానులను ఉద్దేశించి ఆసక్తికర పోస్ట్ పెట్టాడు. ఇది మన అందరి సినిమా. నాకు మీ అందరి సపోర్ట్ చాలా అవసరం ఎక్స్ వేదికగా అభిమానులను రిక్వెస్ట్ చేస్తున్నాడు. వివరాల్లోకి వెళితే.. ఆయన నిర్మాణంలో వస్తున్న తాజా చిత్రం డాకు మహారాజ్ నందమూరి బాలకృష్ణ ప్రధాన పాత్రలో నటిస్తుండగా.. వాల్తేరు వీరయ్యతో 2023లో బ్లాక్ బస్టర్ అందుకున్న బాబీ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమా బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు. అయితే ఈ సినిమా జనవరి 12న ప్రేక్షకుల ముందుకు రానున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే వరుస ప్రమోషన్స్ నిర్వహిస్తుంది చిత్రబృందం. ఇదిలావుంటే ఈ సినిమాలోని దబిడి దిబిడి సాంగ్‌పై నెట్టింటా ట్రోల్స్ వస్తున్న విషయం తెలిసిందే. దీంతో మూవీపై కూడా నెగిటివ్ ట్రెండ్ చేస్తున్నారు నెటిజన్లు. మరోవైపు ఎన్టీఆర్ ఫ్యాన్స్ కూడా ఈ సినిమాపై ఆసక్తి చూపించట్లేదు. ఇప్పటికే నందమూరి ఫ్యామిలీలో ఉన్న గొడవలతో బాలకృష్ణ, తారక్ దూరంగా ఉంటూ వస్తున్నారు. రీసెంట్‌గా దేవర సినిమా అప్పుడు కూడా బాలకృష్ణ ఎటువంటి రెస్పాన్స్ ఇవ్వకపోవడంతో ఈ వివాదం మరింత ముదిరింది. దీంతో బాలకృష్ణ డాకు మాహరాజ్‌ని టార్గెట్ చేస్తున్నారు తారక్ ఫ్యాన్స్. అయితే ఈ వివాదం ముదురుతున్న నేపథ్యంలో మూవీకి సంబంధించి ఆసక్తికర పోస్ట్ పెట్టాడు నిర్మాత నాగ వంశీ. ఇది మన అందరి సినిమా. నాకు మీ అందరి సపోర్ట్ చాలా అవసరం. అందరం ప్రశాంతంగా ఉండి మన సినిమా అతి పెద్ద బ్లాక్ బస్టర్ సక్సెస్ అవ్వటానికి ప్రయత్నిద్దాం. ప్రేమతో మీ నాగవంశీ అంటూ రాసుకోచ్చాడు. కాగా ఇందుకు సంబంధించిన ట్విట్ వైరల్‌గా మారింది.